http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 15 నవంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘన విజయం

నవీన్ యాదవ్ గెలుపును అధికారికంగా ప్రకటించిన ఈసీ...

24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు

నోటాకు ఓటు వేసిన 924 మంది ఓటర్లు







## నాపై దుష్ప్రచారం చేసి గెలవాలనుకున్నారు

- 'జూబ్లీహిల్స్' విజేత నవీన్ యాదవ్
- తనపై దుష్ప్రచారం చేశారన్న నవీన్ యాదవ్
- ప్రజలు ఓటు హక్కుతో తిప్పికొట్టారన్న నవీన్ యాదవ్
- ఎన్నికలు ముగిశాయి.. అందరం కలిసి అభివృద్ధి కోసం పని చేద్దామని పిలుపు

## జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్
- రాష్ట్రంలో ఆ పార్టీకి చోటులేదని మరోసారి రుజువైంది
- రానున్న రోజుల్లోనూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగుతుంది

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కొత్త ఉత్సాహం బలాన్నిచ్చింది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- నియోజకవర్గ స్థానిక నాయకత్వం అద్భుతంగా కష్టపడింది
- వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు
- ప్రజా సమస్యలను ప్రభుత్వం ముందు పెట్టడంలో బలంగా బీఆర్ఎస్ పనిచేస్తుంది
- భవిష్యత్తులో ఇది కొనసాగుతుంది
- ఎన్నికల్లో ఓడిపోయామని నిరాశ లేదు.. బలంగా తిరిగొస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తమకు కొత్త ఉత్సాహం, బలాన్నిచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రజలు స్పష్టంగా తీర్పునిచ్చారని తెలిపారు. ఇది నిజంగా తమకు సానుకూలమైన అంశమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా .. నియోజకవర్గ స్థానిక నాయకత్వం అద్భుతంగా కష్టపడిందని అన్నారు. వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి - మిగతా3లో



## "టైగర్ అభీ జిందా హై"

- తిరుగులేని విజయంతో విమర్శకుల నోళ్లు మూయించిన నితీశ్ కుమార్
- బీహార్ ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ ఘన విజయం దిశగా పయనం
- "టైగర్ అభి జిందా హై" నినాదాన్ని నిజం చేసిన ఫలితాల సరళి
- ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వానికే ప్రజల పట్టం
- విమర్శలను తిప్పికొట్టి తన రాజకీయ పట్టు నిలుపుకున్న నితీశ్
- 'జంగిల్ రాజ్' నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించిన నేతగా చెరగని ముద్ర

## ఈ ఫలితాలు భూకంపం ముందొచ్చే హెచ్చరికలాంటివి

- ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు మా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది
- "ఈ గెలుపు నా బాధ్యతను మరింతగా పెంచింది
- హైదరాబాద్ ప్రజలు మాకు అండగా నిలిచారు
- బాధ్యతతో ముందుకు వెళ్ళమని మమల్ని ప్రజలు ఆశీర్వదించారు
- గెలుపులో భాగమైన అందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు
- గెలుపులో అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు
- ఈ గెలుపు రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు రెఫరెండం



హైదరాబాద్

ప్రజలు సంక్షేమానికి పట్టం కట్టారని.. ఈ గెలుపు రెండేళ కాంగ్రెస్ పాలనకు రెఫరెండం అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపుపై ఆయన స్పందిస్తూ.. జూబ్లీహిల్స్‌లో విజయం అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు మా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. "ఈ గెలుపు నా బాధ్యతను మరింతగా పెంచింది. హైదరాబాద్ ప్రజలు మాకు అండగా నిలిచారు. బాధ్యతతో ముందుకు వెళ్ళమని మమల్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపులో భాగమైన అందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు. గెలుపులో అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు. ఎన్నికల్లో నెగ్గితే ఉప్పొంగిపోవడం, ఓడిపోతే కుంగిపోవడం మాకు తెలియదు. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల కోసం పోరాటంలో భాగం అవుతాం. అధికారంలో ఉంటే ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం. దశాబ్ద కాలంగా - మిగతా3లో



## బిహార్‌లో అతిపెద్ద పార్టీగా బీజేపీ

- ప్రధాని మోదీ ట్వీట్
- ఎన్డీఏ విజయభేరి మోగించింది
- బిహార్‌లో ఎన్డీయే విజయం అపూర్వం, చరిత్రాత్మకం
- పతిపక్షాల అబద్దాలను మా కార్యకర్తలు తిప్పికొట్టారు.


## రాహుల్ గాంధీ, కేటీఆర్ ఐరన్ లెగ్స్

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- మా బ్రాండ్ అంబాసిడర్లు వాళ్లే
- రాహుల్ గాంధీ ఇక పబ్జీ గేమ్ కే పరిమితం
- బెంగాల్ తోపాటు తెలంగాణలోనూ కాషాయ జెండా ఎగరేస్తాం
- మైనారిటీలంతా ఏకమై కాంగ్రెస్‌ను గెలిపించారు
- ఇక హిందువులందరినీ ఏకం చేస్తా
- కాంగ్రెస్‌ను ఓడిస్తాం
- జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీగా మారిపోయింది
- బీఆర్ఎస్ ఉప ప్రాంతీయ పార్టీగా మారింది
- లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటుతాం
- ఎన్నికల ఫలితాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్



హైదరాబాద్

భారత దేశంలో రాహుల్ గాంధీ, తెలంగాణలో కేటీఆర్ ఐరన్ లెగ్స్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. బీహార్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ పని ఖతమైందని, రాహుల్ గాంధీ ఇక పబ్జీ గేమ్ ఆడుకోవడానికి పరిమితమవుతాడని అన్నారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయినప్పటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ పతనం కొనసాగుతూనే ఉందన్నారు. కంటోన్మెంట్, జూబ్లిహిల్స్ అసెంబ్లీ సిట్టింగ్ స్థానాలను కోల్పోయిన తరువాత కూడా రాష్ట్రంలో బీఆర్ఎస్సే ప్రత్యామ్నాయమని కేటీఆర్ చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. బీహార్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఎన్డీఏ కూటమికి అధికారాన్ని కట్టబెట్టి నరేంద్రమోదీ నాయకత్వంపట్ల విశ్వాసాన్ని కనబర్చారన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీహార్ ప్రజలు విశ్వసించలేదని, అభివృద్ధికే పట్టం కట్టారని చెప్పారు. జూబ్లిహిల్స్ ఎన్నికల్లో మైనారిటీలంతా ఒక్కటై కాంగ్రెస్ ను గెలిపించారని అన్నారు. రాష్ట్రంలోని హిందువులంతా - మిగతా3లో




## భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికే లాభం

- విశాఖలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
- భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికి మేలు చేస్తుందన్న పీయూష్ గోయల్
- విశాఖ సీఐఐ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి, సీఎం చంద్రబాబు
- పెట్టుబడులకు భారత్ ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్న చంద్రబాబు
- తూర్పు తీరంలో ఏపీ ఒక ముఖద్వారం లాంటిదని ముఖ్యమంత్రి వ్యాఖ్య
- తమది డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వమన్న మంత్రి నారా లోకేశ్
- సాంకేతికత, విశ్వాసం, సామర్థ్యంపైనే భారత్ దృష్టి సారించిందని గోయల్ వెల్లడి

# "టైగర్ అభీ జిందా హై"

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ముందు పాట్నాలోని జనతాదళ్ (యునైటెడ్) కార్యాలయం వెలుపల వెలసిన ఓ భారీ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. "టైగర్ అభీ జిందా హై" (పులి ఇంకా బతికే ఉంది) అన్నదే దాని సారాంశం. శుక్రవారం ఓట్ల లెక్కింపు ప్రారంభమై, ఫలితాల సరళి వెలువడుతున్న కొద్దీ ఆ నినాదం కేవలం ప్రచారం కోసం కాదని, బీహార్ రాజకీయాల్లో ముఖ్యమంత్రి నితీశ కుమార్ చెక్కుచెదరని శక్తికి నిదర్శనమని స్పష్టమవుతోంది. ఎన్నికల సంఘం వెల్లడిస్తున్న ట్రెండ్స్ ప్రకారం, ఎన్డీఏ కూటమి స్పష్టమైన ఆధిక్యంతో దూసుకుపోతోంది. మొత్తం 243 స్థానాలున్న అసెంబ్లీలో, మ్యాజిక్ ఫిగర్ 122 కాగా, ఎన్డీఏ మధ్యాహ్నం 2:30 గంటల సమయానికే 200కు పైగా స్థానాల్లో ఆధిక్యంలో నిలిచింది. ఈ భారీ ఆధిక్యం కేవలం కూటమి లెక్కలనే కాకుండా, బీహార్‌లో ఎన్డీఏకు నితీశ్ కుమారే అసలైన గుర్తింపు అనే వాస్తవాన్ని మరోసారి రుజువు చేసింది.




**'జంగిల్ రాజ్' నుంచి సుపరిపాలన వైపు..**

1951లో పాట్నా జిల్లాలోని భక్తియార్‌పూర్‌లో ఓ సాధారణ కుటుంబంలో నితీశ్ కుమార్ జన్మించారు. ఆయన తండ్రి కవిరాజ్ రామ్ లఖన్ సింగ్ ఆయుర్వేద వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు. బిహార్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ప్రస్తుతం ఎన్ఐటీ పాట్నా) నుంచి ఇంజినీరింగ్ పట్టా పొందిన ఆయన, జేపీ ఉద్యమం స్ఫూర్తితో సోషలిస్టు రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేంద్ర మంత్రిగా పలు శాఖలు నిర్వహించి, చివరకు బిహార్ ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేశారు. నితీశ్ పాలన గురించి చెప్పాలంటే, 2005కు ముందు రాష్ట్రాన్ని పట్టిపీడించిన 'జంగిల్ రాజ్'ను ప్రస్తావించాల్సిందే. లాలూ ప్రసాద్ యాదవ్ పాలనలో (1990–2005) బీహార్ అరాచకానికి, కుల ఘర్షణలకు, రాజకీయ నేరాలకు కేంద్రంగా మారింది. "భూరాబల్ సాఫ్ కరో" (భూమిహార్, రాజ్‌పుత్, బ్రాహ్మణ, లాలా అనే నాలుగు అగ్ర కులాలను తుడిచిపెట్టండి) వంటి నినాదాలు ఆ కాలంలోనే పుట్టుకొచ్చాయి. అలాంటి భయానక వాతావరణం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి, శాంతిభద్రతలను నెలకొల్పిన ఘనత నితీశ్‌కే దక్కుతుందని విశ్లేషకులు చెబుతారు.

**విమర్శలను తట్టుకుని..**

"శారీరకంగా అలసిపోయారు, మానసికంగా రిటైర్ అయ్యారు" అంటూ జన్ సూరజ్ పార్టీ నేత ప్రశాంత్ కిశోర్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వంటి వారు నితీశ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన బీజేపీకి కేవలం ఒక 'మాస్క్'గా మిగిలిపోయారని ఆరోపించారు. అయితే ఈ ఎన్నికల ఫలితాలు ఆ విమర్శలను పటాపంచలు చేశాయి. మహిళలు రికార్డు స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొనడం (తొలి దశలో 69%, రెండో దశలో 74%), ఈబీసీ/మహాదళితుల వంటి బలమైన సామాజిక వర్గాలు ఆయన వెంటే నిలవడం నితీశ్ గెలుపులో కీలక పాత్ర పోషించాయి. 2016లో సంపూర్ణ మద్యపాన నిషేధం, మహిళా విద్యకు ప్రోత్సాహం, రహదారుల నిర్మాణం, గ్రామీణ సేవలు, సంక్షేమ పథకాలు వంటివి ఆయన పాలనకు బలాన్నిచ్చాయి. తన రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. బీజేపీతో పొత్తు, ఆ తర్వాత విడిపోవడం, 2014 లోక్‌సభ ఎన్నికల్లో కేవలం రెండు సీట్లకే పరిమితమవడం వంటివి ఆయనకు ఎదురుదెబ్బలే. అయినా తన రాజకీయ చాతుర్యంతో మళ్లీ నిలదొక్కుకుని రికార్డు స్థాయిలో 9వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో జేడీ(యూ) కన్నా బీజేపీ ఎక్కువ స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇది కూటమిలో బీజేపీ 'పెద్దన్న' పాత్ర పోషిస్తోందనడానికి సంకేతం. అయినప్పటికీ, బిహార్‌లో ఎన్డీఏ విజయానికి నితీశ్ కుమారే చోదకశక్తి అని, ఆ కూటమికి ఆయనే మస్కట్ అని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

# మహిళలే 'కింగ్ మేకర్స్'

ఎంతో ఉత్కంఠ మధ్య కొనసాగుతున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఎన్డీయే కూటమి ఘన విజయం దిశగా దూసుకుపోతోంది. ప్రస్తుత ట్రెండ్స్ ఫలితాల్లోకి మారితే, నితీష్ కుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఎన్డీయే అధికారికంగా సీఎం అభ్యర్థిగా ఆయన పేరు ప్రకటించనప్పటికీ, నాయకులు ఆయనే సీఎం అని గట్టిగా నమ్ముతున్నారు. అయితే ఎన్డీయే విజయభేరి వెనుక రహస్యం ఏంటి అనేది చర్చనీయాంశంగా మారింది. నవంబర్ 14న జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల లెక్కింపులో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ మెజారిటీ మార్కును దాటింది, ఎగ్జిట్ పోల్స్ అంచనాలకనుగుణంగా నితీశ్ కుమార్ నాయకత్వానికే ప్రజలు మొగ్గు చూపారు. కాంగ్రెస్–ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్‌కు ఘోర పరాభవం తప్పలేదు. బిహార్ సీఎంకోసం తేజస్వి కలలు కల్లలయ్యాయ.



**రికార్డ్ ఓటింగ్**

బిహార్ ఈసారి ఓటింగ్ రికార్డులను బద్దలు కొట్టింది. ఈ సారి నమోదైన రికార్డ్ఓటింగ్‌ను ఎన్డీయే విజయానికి మార్గం సుగమం చేసింది. 60 శాతం అధిక పోలింగ్ శాతం ఉంది. చిన్న పోలింగ్ కేంద్రాలు, సవరించిన ఎన్నికల జాబితా యాక్సెస్ ఓటింగ్ శాతాన్ని పెంచిందంటున్నారు అధికారులు. అలాగే ముఖ్యంగా బలమైన స్థానిక సంబంధాలు ఉన్న అభ్యర్థుల ఎంపిక కూడా అధిక ఓటింగ్‌కు కారణమని భావిస్తున్నారు.

**మహిళా సంక్షేమం, యువకులు**

మహిళలు యువ ఓటర్ల బలమైన భాగస్వామ్యం కీలక ఫలితాలను నిర్ణయించడంలో కీలకమైనదని, ఇదే రాబోయేప్రభుత్వ విధాన ప్రాధాన్యతలను రూపొందిస్తుందని విశ్లేషకులు సూచిస్తున్నారు. ముఖ్యంగా 'దశజారీ' ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గర్ యోజన పథకం ప్రకటించిన తర్వాత మహిళలు భారీ సంఖ్యలో ఓటు వేశారు. వివిధ ప్రాంతాలలో పురుషుల కంటే మహిళల ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. పురుషుల కంటే 5 లక్షల మంది మహిళలు ఓటు వేయడంరికార్డు స్థాయిలో ఓటింగ్‌కు దారితీసింది.

మహిళా రోజ్‌గార్ యోజన కింద 1.4 కోట్ల మహిళలకు రూ. 10,000 నగదు, ఉచిత సైకిల్ పథకం, పంచాయతీల్లో 50శాతం రిజర్వేషన్, ప్రభుత్వ ఉద్యోగాల్లో 35శాతం రిజర్వేషన్, ఉచిత విద్యుత్ లాంటి వాటితోపాటు, మహిళా సంక్షేమ పథకాల కింద రూ.2 లక్షల సాయం లాంటి హామీలు భారీ ప్రభావాన్ని చూపాయని అంచనా. అలాగే కుల సమీకరణాల్లో ఎన్డీయే ఆధిపత్యాన్ని చాటుకుంది. అగ్ర కులాలలో 10శాతం కుష్వాహాలలో 4శాతంకంటే ఎక్కువ, పాశ్వాన్లలో 5శాతం కంటే ఎక్కువ, ముసాహర్లలో 3శాతం కంటే ఎక్కువ,మల్లాలలో 2.6శాతం వంటి విభిన్న వర్గాల మద్దతును కూడగట్టింది.

**ఎస్ఐఆర్ వివాదం**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితాలపై గందరగోళం, సామూహిక తొలగింపు ఆరోపణలు ఉన్నప్పటికీ, చాలా ప్రాంతాలలో రికార్డు స్థాయిలో పోలింగ్ శాతం, సజావుగా జరిగిన ఓటింగ్ ఈ ప్రభావ పెద్దగా లేదని తెలిపింది. అలాగు కేంద్రం బిహార్‌కు కేటాయించిన 1.62 లక్షల కోట్ల అభివృద్ధి ప్యాకేజీలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, మౌలిక సదుపాయాల మెరుగుదల లాంటివాటిని బాగా ప్రచారంలో పెట్టుకోవడంతో ఇది బాగా కలిసి వచ్చింది.

**'మోదీ హనుమాన్' చిరాగ్**

చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని రామ్ విలాస్ పార్టీ 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద సంచలనంగా చెప్పవచ్చు. 2020లో కేవలం ఒక సీటు మాత్రమే గెలుచుకుని ఒకప్పుడు రద్దైన ఆపార్టీ, అనూహ్యంగా ఈఎన్నికల్లో పుంజుకుంది. ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం 22 సీట్లలో ఆధిక్యంలో ఉంది.

**మోదీ మ్యాజిక్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చార్మ్, చాణక్యం అప్రతిహతంగా కొనసాగుతోంది. అసాధారణమైన 2024 లోక్‌సభ ఎన్నికలు మొదలు హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలను కైవసం చేసుకునే మోదీ హవా ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇపుడు బిహార్ మరో ప్రధాన విజయంగా మారనుంది.

**ఫోనిక్స్ సీఎం నితీశ్ రాజకీయాలు**

సంక్షేమం ఈ ఎన్నికలను నిర్వచించింది. ఓటర్లు తాజా వాగ్దానాల కంటే వారు ఇప్పటికే అనుభవించిన పథకాలను – రుణ బదిలీలు, పెన్షన్లు, మహిళా కేంద్రీకృత మద్దతు లాంటి పథకాలు వారిని మెప్పించాయి. సంక్షేమ విశ్వసనీయత, స్థిరమైన ప్రభుత్వంగా నితీష్ ప్రభుత్వాన్ని విశ్వసించడంతో ప్రభుత్వ వ్యతిరేకత బలహీనపడి, విజయభేరీ దిశగా నడిపించింది. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ఒక విధంగా లిట్మస్ పరీక్ష. అయితే, గత 20 సంవత్సరాలుగా ప్రతి బిహార్ ఎన్నికలలోనూ నితీష్ కుమార్ శాశ్వత ప్రజాదరణ స్పష్టమైన అభివృద్ధి ,సమ్మిళిత వృద్ధిపై ఆయన దృష్టి ఫలించింది. నితీష్ పాలనా శైలి రెండు దశాబ్దాలకు పైగా అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సహాయపడింది. అభివృద్ధి, కలుపుగోలుతనం ఆయనను బీహార్ రాజకీయాల్లో ఒక బలీయమైన శక్తిగా మార్చింది.

## ప్రశాంత్ కిషోర్ రాజకీయ సన్యాసం ?




బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం దిశగా లీడ్‌లో కొన సాగుతోంది. మరోవైపు ప్రఖ్యాత పోల్ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఇపుడు చర్చల్లో నిలిచాడు. ఒకవైపు ఎన్నికల అరంగేట్రంలో పెద్ద ఎదురు దెబ్బ, మరోవైపు జేడీయూ 25 కంటే ఎక్కువ సీట్లు గెలిస్తే రాజకీయ సన్యాసం పుచ్చుకుంటానన్న పీకే చేసిన వ్యాఖ్యలు ఇపుడు చర్చనీయాంశ మవుతున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ కుమార్ జేడీయూ 25 సీట్లు దాటితే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. అలాగే సీఎంగా నితీష్ కుమార్ కుర్చీపై కూర్చోరని కిషోర్ అనేక ఇంటర్వ్యూలలో చెప్పుకొచ్చారు కూడా. కానీ ఆయన అంచనాలన్నీ తల్లకిందులై, కూటమి భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. మరి తాజా ఫలితాల నేపథ్యంలో పీకే తన వాగ్దానానికి కట్టుబడి ఉండి రాజకీయాలను వదిలివేస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ఆకాశంలో లేదంటే నేల మీద

ఒక సమయంలో, 243 సీట్ల శాసనసభలో %జీరో% "10 కంటే తక్కువ లేదా 150 కంటే ఎక్కువ అని కూడాజోస్యం చెప్పారు. అటు ఆయన పార్టీ జాన్ సూరాజ్ (జేఎస్పీ) ఖాతా తెరవలేకపోయింది తన పార్టీ అయితే ఆకాశంలో లేదంటే నేలపై ఉంటుందని కూడా అంచనా వేశారు. కాగా బిహార్ శాసనసభలోని 243 సీట్ల కోసం నవంబర్ 6 ,నవంబర్ 11 తేదీలలో రెండు దశల్లో జరిగాయి. రెండు దశల్లో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 67.13 శాతం పోలింగ్ నమోదైంది. 1951 తర్వాత రాష్ట్రంలో అత్యధిక ఓటర్ల పోలింగ్ ఇదే. ఇదే ఎన్డీయే కూటమికి బాగా కలిసి వచ్చింది. ఓట్ల లెక్కింపు ఇంకా కొనసాగుతోంది.

## బిహార్‌లో అతిపెద్ద పార్టీగా బీజేపీ

ఢిల్లీ: బిహార్‌లో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. ఎన్డీఏ విజయభేరి మోగించింది. బిహార్‌లో ఎన్డీయే విజయం అపూర్వం, చరిత్రాత్మకం అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. విజయంతో ఆశీర్వదించిన బిహార్ ప్రజలకు కృతజ్ఞతలు అంటూ ఎక్స్ వేదికగా తెలిపారు. "ప్రతిపక్షాల అబద్ధాలను మా కార్యకర్తలు తిప్పికొట్టారు. బిహార్ అభివృద్ధి, సాంస్కృతికగుర్తింపునకు కృషి చేస్తాం. బిహార్ తీర్పు నూతన సంకల్పంతో పనిచేయడానికి శక్తినిచ్చింది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారు. బిహార్‌లో ఎన్డీఏ సునామీ సృష్టించింది. 200 స్థానాలకు పైగా ఎన్డీఏ అభ్యర్థులు లీడింగ్‌లో కొనసాగుతున్నారు. ఇవాళ ఢిల్లీలో బీజేపీ ఆఫీస్‌కు ప్రధాని మోదీ రానున్నారు.

## భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికే లాభం




బలమైన ఆర్థిక బంధాలను ఏర్పరుచుకుంటున్న తరుణంలో భారత్‌తో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రపంచ దేశాలు ఎంతో ప్రయోజనం పొందుతాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉమ్మడి శ్రేయస్సుకు దారితీస్తుందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ, నూతన భౌగోళిక–ఆర్థిక క్రమంలో భారత్ తనదైన శైలిలో ముందుకు సాగుతోందని తెలిపారు. సాంకేతికత ద్వారా శ్రేయస్సు, నైతికత ద్వారా విశ్వాసం, సామర్థ్యం ద్వారా వాణిజ్యం అనే మూడు సూత్రాలతో ప్రగతి పథంలో పయనిస్తోందని వివరించారు. అంతర్జాతీయ సహకారాన్ని విస్తృతం చేసేందుకు ఆయన మూడు కీలక సిఫార్సులను ప్రతిపాదించారు. ద్వైపాక్షిక పెట్టుబడులను సులభతరం చేయడం, సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేయడం, పరస్పర విశ్వాసాన్ని నిర్మించి, నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ ప్రగతి గాథ విశ్వాసం, పారదర్శకత, ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి అనే స్తంభాలపై నిర్మితమైందని గోయల్ కొనియాడారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందుతూ, ప్రతి పౌరుడు ఉన్నత జీవన ప్రమాణాలను పొందేలా, భారత్‌ను ఒక అభివృద్ధి చెందిన, సంపన్న దేశంగా చూడాలన్నదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. దార్శనిక నాయకత్వం కింద విశాఖ పట్నం గొప్ప వారసత్వం, ఆధునిక ఆవిష్కరణలతో కూడిన ప్రపంచ వాణిజ్య కేంద్రంగా అవతరించిందని, ఇది భారతదేశ వృద్ధి కథను ప్రపంచంతో అనుసంధానిస్తోందని ప్రశంసించారు. పారదర్శక పాలన, దీర్ఘకాలిక భాగస్వామ్యాలను ప్రోత్సహించే విధానాల ద్వారా విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, దార్శనిక నాయకత్వం, ప్రజాస్వామ్య బలం కారణంగా భారతదేశం ప్రపంచంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుతోందని అన్నారు. వ్యూహాత్మక తీరప్రాంతం, సులభతర వాణిజ్యంలో నిరూపితమైన ట్రాక్ రికార్డుతో ఆంధ్రప్రదేశ్, భారతదేశ తూర్పు తీరంలో ఒక ముఖద్వారంగా (గేట్‌వే) నిలుస్తోందని అభివర్ణించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానం నుంచి 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతున్న ఈ ప్రయాణంలో, దేశ అప్రతిహత వృద్ధిని, శ్రేయస్సు వాగ్దానాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడానికి బలమైన కారణం ఉందని అన్నారు. "మేము డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వాన్ని అందిస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు. తాము ఒక ప్రాజెక్టుకు కట్టుబడితే, అది తమ ఉమ్మడి లక్ష్యంగా మారుతుందని, దానిని సంకల్పంతో ముందుకు తీసుకెళతామని ఆయన హామీ ఇచ్చారు. వ్యాపారాలు కేవలం విజయవంతం కావడమే కాకుండా, వృద్ధి చెందేలా చూసేందుకు అవసరమైన సంస్కరణలను అమలు చేయడానికి కేంద్రంతో కలిసి పనిచేయడానికి తాము పూర్తి సిద్ధంగా ఉన్నామని పెట్టుబడిదారులకు ఆయన భరోసా ఇచ్చారు.

## ఫ్లిప్‌కార్ట్‌కు నకిలీ కస్టమర్లు టోపీ..
## రూ.1.6 కోట్ల విలువైన 332 ఫోన్లు చోరీ



**తిరువనంతపురం:** ఫ్లిప్‌కార్ట్‌ను నకిలీ కస్టమర్లు మోసగించారు. రూ.1.6 కోట్ల విలువైన 332 మొబైల్ ఫోన్లు చోరీ చేశారు. ఈ మోసాన్ని గ్రహించిన ఫ్లిప్‌కార్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేరళలోని ఎర్నాకుళం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ ఏడాది ఆగస్ట్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య నకిలీ చిరునామాలు, వేర్వేరు మొబైల్ నంబర్ల నుంచి రూ. 1.61 కోట్ల విలువైన 332 మొబైల్ ఫోన్లు ఫ్లిప్‌కార్ట్‌లో నిందితులు ఆర్డర్ చేశారు. ఖరీదైన ఆపిల్ ఐఫోన్, శామ్‌సంగ్ గెలాక్సీ, వివో, ఐక్యూవోవో మోడల్స్ ఇందులో ఉన్నాయి. కాగా, ఎర్నాకుళం జిల్లాలోని కంజూర్, కురుప్పంపడి, మెక్కడ్, మువట్టుపుళలోని ఫ్లిప్‌కార్ట్ డెలివరీ హబ్స్ నుంచి 332 మొబైల్ ఫోన్స్ డెలివరీ అయ్యాయి. కంజూర్ హబ్ నుంచి రూ. 18.14 లక్షల విలువైన 38 ఫోన్లు, కురుప్పంపడి హబ్ నుంచి రూ. 40.97 లక్షల విలువైన 87 ఫోన్లు, మెక్కడ్ హబ్ నుంచి రూ. 48.66 లక్షల విలువైన 101 ఫోన్లు, మువట్టుపుళ హబ్ నుంచి రూ. 53.41 లక్షల విలువైన 106 ఫోన్ ఆర్డర్లు వచ్చాయి. అయితే డెలివరీ కేంద్రాలకు చేరుకున్న తర్వాత ఆ మొబైల్ ఫోన్స్ అన్ని మాయమయ్యాయి. మరోవైపు ఫ్లిప్‌కార్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఈ మోసాన్ని గ్రహించారు. రూ. 1.61 కోట్ల విలువైన 332 మొబైల్ ఫోన్స్ మిస్సింగ్‌పై ఎర్నాకుళం రూరల్ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కంజూర్, కురుప్పంపడి, మెక్కడ్, మువట్టుపుళ ఫ్లిప్‌కార్ట్ హబ్‌లకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సిద్ధిక్ కే అలియార్, జాస్సిమ్ దిలీప్, హరిస్ పీఏ, మహిన్ నౌషాద్‌లపై పోలీసులు చీటింగ్, ఫోర్జరీ, ఐటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ మోసంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# ఈ ఫలితాలు భూకంపం ముందొచ్చే హెచ్చరికలాంటివి

-మొదటిపేజీ తరువాయి
ప్రజల మధ్య కాంగ్రెస్ పార్టీ మనుగడ సాధిస్తోంది. ..పాలైన ఓట్లలో 51 శాతం కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. ప్రజాబలం కాంగ్రెస్ పార్టీకి చెందింది. 2 సంవత్సరాలు ప్రజలు గమనించి మాకు ఈ తీర్పు ఇచ్చారు. 60 నుండి 65 శాతం ఆదాయం జంట నగరాల నుండే వస్తోంది. రాష్ట్ర అభివృద్ధికి కిషన్ రెడ్డి సహాయనిరాకరణ చేస్తున్నారు. కిషన్ రెడ్డికి వచ్చిన ఓట్లలో 25 శాతం మాత్రమే ఇప్పుడు వచ్చాయి. ఇది భూకంపం వచ్చే ముందు వచ్చే చిన్న ప్రకంపన లాంటిది. ఇప్పుడు అలర్ట్ కాకపోతే కిషన్ రెడ్డి భూ స్థాపితం అవుతారు. ఇప్పటికైనా కిషన్ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలి. ఎవరి పాత్ర ఏంటో, ఎవరి బాధ్యత ఏంటో ప్రజలు స్పష్టంగా చెప్పారు హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతాం. నగరంలో చెత్త ప్రధాన సమస్యగా మారింది. చెరువులు, నాలాలు, కుంటాల కబ్జాలపై దృష్టి పెట్టాం. అసహ్యకరమైన భాషతో అబద్ధాలను బీఆర్ఎస్ ప్రచారం చేసింది. గంజాయి, డ్రగ్స్ లను రూపుమాపడానికి ఈగల్ ఫోర్స్ తీసుకువచ్చాం. కబ్జాలను అడ్డుకోవడానికి హైడ్రా తీసుకువచ్చాం. నగర అభివృద్ధికి బీఆర్ఎస్ సహకరించకపోగా, అడ్డుపడుతోంది. మేం ఎన్నికలప్పుడే రాజకీయ విమర్శలు చేస్తాం. కిషన్ రెడ్డి సచివాలయానికి రండి. కేంద్రంలో పెండింగ్ ఉన్న రాష్ట్ర



అంశాలను చర్చిద్దాం" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అధికారులతో సమీక్ష నిర్వహించి నివేదిక సిద్ధం చేయాలని భట్టి విక్రమార్కకి రేవంత్‌రెడ్డి సూచించారు.

**బిగ్ బాస్ సంబంధిత ఉత్పత్తులు**

..కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాలి. హరీష్ తన అసూయను తగ్గించుకోవాలి. కేసీఆర్ కాలికి బలపం కట్టుకొని తిరిగినా మాకు 65 సీట్లు ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో మా ఓటు శాతం పెరిగింది. మేం పార్లమెంట్ ఎన్నికల్లో రెండవ లిట్మస్ టెస్ట్ లో పాస్ అయ్యాం. బీఆర్ఎస్, బీజేపీ కలిసినా మా ఓటు శాతాన్ని చేరుకోలేకపోయారు. హరీష్ చూపులకు శక్తి ఉంటే ఎదుటివాళ్ళు కాలిపోయే ప్రమాదముంది. అధికారం పోయినా కేటీఆర్ కి అహంకారం పోలేదు. చివరి సంవత్సరంలో రాజకీయం చేద్దాం. రెండు సంవత్సరాలు ప్రజల కోసం పనిచేయడానికి సహకరించండి. ఫేక్ న్యూస్ నువ్వే రాయించి, నువ్వే చదివి నిజమనుకుంటే ఎలా?. ఫేక్ సర్వేల వెనుక ఎవరున్నారో నాకు తెలుసు. పక్క రాష్ట్రాల లాగా మీడియాపై దురుసుగా ప్రవర్తించకూడదు అని అనుకుంటున్నాం. మీడియా విశ్వసనీయత పోగొట్టుకోకండి" అంటూ రేవంత్‌రెడ్డి హితవు పలికారు.

**కేసీఆర్ క్రియాశీలకంగా లేరు**

రాజకీయాల్లో కేసీఆర్ క్రియాశీలకంగా లేనందున తాను ఆయన గురించి మాట్లాడనని స్పష్టం చేశారు. ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉన్న నాయకుడిని విమర్శించడం భావ్యం కాదని అన్నారు. అయితే కేటీఆర్‌కు అహంకారం పోలేదని, హరీశ్ రావు అసహనం తగ్గించుకోవాలని హితవు పలికారు. వారి తీరు మారకుంటే ప్రజలు ఎలా అంగీకరిస్తారన్న విషయం అర్థం చేసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. మంత్రుల అభిప్రాయాలను తీసుకుని స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# రాహుల్ గాంధీ, కేటీఆర్ ఐరన్ లెగ్స్

-మొదటిపేజీ తరువాయి
ఆలోచించాలని కోరారు. ఇకపై హిందువులందరినీ ఏకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, బీజేఎల్పీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, తమిళనాడు సహ ఇంఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మల్క కొమరయ్య, గౌతంరావు, వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్, వేముల అశోక్ లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీహార్ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అయ్యింది. 200కుపైగా సీట్లు సాధించడాన్ని స్వాగతిస్తూ అక్కడ కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు. మోదీ నాయకత్వంపై విశ్వాసం, ఆయన చేస్తున్న అభివృద్ధిని గుర్తించి ప్రజలు పట్టం కట్టారు. కాంగ్రెస్ ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసినా బీహార్ ప్రజలు నమ్మలేదు. అభివృద్ధికే పట్టం కట్టారు. కేంద్రంలోని మోదీ నాయకత్వానికి మద్దతిస్తేనే అధిక నిధులు సాధ్యం, అభివృద్ధి సాధ్యమని నమ్మి ఎన్డీఏ కూటమికి అధికారం కట్టబెట్టారు. కాంగ్రెస్ పార్టీ 60 స్థానాల్లో పోటీ చేస్తే 5 సీట్లకే పరిమితమైంది. జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీగా మారిపోయింది. రాహుల్ గాంధీ ఇక పబ్జీ ఆడుకోవాల్సిందే. పబ్జీని కేంద్రం నిషేధించినా ఆయన మాత్రం ఇంట్లోనే పబ్జీ గేమ్ ఆడుకుంటాడు.దేశం మొత్తం పోటీ చేస్తామని టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా ప్రకటించుకున్న కేసీఆర్.. పత్తా లేకుండా పోయాడు. చివరకు ఉప ప్రాంతీయ పార్టీగా మారింది. అమిత్ షా చెప్పినట్లుగా అబ్ కీ బార్ 160 పార్ నినాదం సక్సెస్ అయ్యింది. బీహార్ మాది. వచ్చే ఏడాది జరగబోయే బెంగాల్ లో బీజేపీ అధికారంలోకి



రాబోతోంది. 2028లో జరగబోయే తెలంగాణలోనూ కాషాయ జెండాను ఎగరేస్తాం. ఓట్ చోరీపై మాట్లాడుతున్న కాంగ్రెస్ జూబ్లిహిల్స్ లో ఓట్ చోరీ జరగలేదా? చెప్పాలి. రాహుల్ గాంధీ ఇక రాజకీయాలకు సెట్ కాడు. పబ్జీ గేమ్ ఆడుకుంటే బెటర్. తెలంగాణలో హిందువులందరినీ ఏకం చేస్తాం. ముస్లింలంతా ఏకమై జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ కు ఓట్లేసి గెలిపించారు.కాంగ్రెస్ గెలిచినందున 6 గ్యారంటీలు అమలయ్యే అవకాశమే లేదు. ఉద్యోగులకు డీఏ ఇవ్వరు. రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్డ్ మెంట్ బెన్ పిట్స్ రావు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోయినా గెలిపించారని విర్రవీగే అవకాశముంది. ఆ పార్టీ మెడలు వంచి తీరుతాం. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం.రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం మేమేనని చెబుతున్న బీఆర్ఎస్ నేతలను అడుగుతున్నా... అసెంబ్లీకి రాకుండా, ప్రజా సమస్యలపై స్పందించకుండా ఫాంహౌజ్ కే ప్రధాన ప్రతిపక్ష నేత పరిమితమయ్యాడు కదా? మరి ప్రతిపక్ష పార్టీ ఎట్లా అవుతుంది. కంటోన్మెంట్, జూబ్లిహిల్స్ ఎన్నికల్లో సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీ ఎట్లా అవుతుంది? పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు రాలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా పారిపోయింది. మరి ప్రతిపక్ష పార్టీ ఎట్లా అవుతుందో చెప్పాలి.

గత ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు డిపాజిట్ కూడా దక్కలేదు. అయినా అధికారంలోకి వచ్చింది. బీజేపీ కూడా జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ఆశించిన ఓట్లు రానంత మాత్రాన నిరాశ పడేది లేదు. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటుదాం. ఎందుకంటే గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా కూడా ఇయ్యడం లేదు. అక్కడ అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్ర నిధులతోనే. బీజేపీని గెలిపిస్తే కేంద్ర నిధులు వస్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడేది, ప్రజా సమస్యలపై నిలదీసే ఏకైక పార్టీ బీజేపీయే. దేశంలో ఐరన్ లెగ్ రాహుల్ గాంధీ. తెలంగాణలో ఐరన్ లెగ్ కేటీఆర్. మాకు బ్రాండ్ అంబాసిడర్లు రాహుల్ గాంధీ, కేటీఆర్ లే. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయినప్పటి నుండి బీఆర్ఎస్ పతనం కొనసాగుతూనే ఉంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 99 సీట్లుంటే 56కి తగ్గిపోయాయి. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటే. అందుకే మాగంటి గోపీనాథ్ మరణం, ఆస్తులపై విచారణ జరిపించడం లేదు. గోపీనాథ్ ఆస్తులపై కన్నేశారు. ఆ ఆస్తికి సంబంధించి ఆస్తులను బదలాయిస్తే వాటిపై విచారణ జరపాలి. తెలంగాణ ఏర్పడ్డాక ఇప్పటి వరకు 7గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు చనిపోతే ఒక్కటి మినహా అన్నీ అధికార పార్టీయే గెల్చుకుంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కొత్త ఉత్సాహం బలాన్నిచ్చింది

-మొదటిపేజీ తరువాయి
మాగంటి సునీత రాజకీయాలకు కొత్త అయినప్పటికీ అద్భుతంగా పనిచేశారని.. పోరాటం చేశారని అన్నారు. ఆమెకు అభినందనలు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.బీఆర్ఎస్ గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తన పాత్రను అద్భుతంగా పోషించిందని కేటీఆర్ తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం ముందు పెట్టడంలో బలంగా బీఆర్ఎస్ పనిచేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇది కొనసాగుతుందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిజాయతీగా కొట్లాడమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసని అన్నారు. ప్రతి సర్వేలో బీఆర్ఎస్ గెలుస్తుందని ఎలా చెప్పింది.. ఆఖరి మూడు రోజుల్లో ఏం జరిగిందో ప్రజలు చూశారని అన్నారు. అయినప్పటికీ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నయం బీఆర్ఎస్‌నే అని ప్రజలు స్పష్టం చేశారని తెలిపారు.2014 నుంచి 2023 వరకు దాదాపు ఏడు ఉప ఎన్నికలు జరిగాయని కేటీఆర్ తెలిపారు.ఈ ఉప ఎన్నికల్లో అప్పటి ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికల్లో కూడా గెలవలేదని గుర్తుచేశారు. దాదాపు ఐదింటిలో తాము గెలిచామని అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలో కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకటి రెండు సీట్లు మాత్రమే వచ్చాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజల తరపున వాదనను బలంగా వినిపించామని కేటీఆర్ తెలిపారు. ప్రజా సమస్యలను, ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లామని పేర్కొన్నారు. హామీల ఎగవేతను బాకీ కార్డుల రూపంలో ప్రధాన చర్చనీయాంశంగా చేయగలిగామని అన్నారు. ఇది బీఆర్ఎస్ సాధించిన విజయమని స్పష్టం చేశారు.

**డైవర్షన్ రాజకీయాలు చేయలేదు**

ఎన్నికల్లో లబ్ధి కోసం కులం, మతం పేరుతో డైవర్షన్ రాజకీయాలు చేయలేదని కేటీఆర్ తెలిపారు. బూతులు అస్సలు మాట్లాడలేదని పేర్కొన్నారు. హుందాగా కేవలం ప్రజాసమస్యలపై మాత్రమే కొట్లాడామని తెలిపారు. జనాలకు అవసరమైన పాయింట్లను మాత్రమే చర్చకు పెట్టామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎంత కవ్వించేందుకు యత్నించినా కూడా సమన్వయం పాటించామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశామో కూడా తెలిపామని అన్నారు. 5328 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని లెక్కలతో సహా ప్రజల ముందు పెట్టామని అన్నారు. కాంగ్రెస్ ఎగ్గొట్టిన వాటిని కూడా లెక్కలతో సహా ఇంటింటికీ తీసుకెళ్లామని తెలిపారు. బస్సు చార్జీల పెంపుపై నిరసన, బస్తీ



దవాఖానాల్లో పర్యటించి ప్రభుత్వ యంత్రాంగంలో చలనం తీసుకొచ్చాం.. హైడ్రా విధ్వంసంపై ప్రభుత్వాన్ని ఎండగట్టాం.. ఆటో అన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాం. హైదరాబాద్‌లో రోడ్ల దుస్థితి విషయంలో కూడా ప్రభుత్వాన్ని కదిలించాం. శాంతి భద్రతల విషయంలో కూడా మా నిరసనను తెలిపాం.' అని కేటీఆర్ తెలిపారు. ప్రజా సమస్యలనే కేంద్ర బిందువుగా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని హుందాగా నిర్వహించిందని అన్నారు. తద్వారా ప్రభుత్వం కూడా మాట్లాడకతప్పని అనివార్యత కల్పించామని తెలిపారు. రెండేళ్లలో ఒక్కసారి కూడా సమీక్ష చేయని ముఖ్యమంత్రి.. ఆఖరి రోజు ఆరు గ్యారంటీల మీద సమీక్ష చేయని పరిస్థితి వచ్చిందంటే అది బీఆర్ఎస్ విజయమే అని స్పష్టం చేశారు. రెండేళ్లలో మైనార్టీలకు స్థానం లేదు.. దీనిపై బీఆర్ఎస్ గట్టిగా మాట్లాడి.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాల్సిన అనివార్యతను కల్పించామని అన్నారు.

**ఎన్నికలో ఓడిపోయామని నిరాశ లేదు.. బలంగా తిరిగొస్తాం**

ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పాత్రను ప్రజలు గమనించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామని ఆశించామని.. కానీ ఓడిపోయామని తెలిపారు. ఓడిపోయామని తమకు ఎలాంటి నిరాశ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమిపై విశ్లేషించుకుంటామని.. దీనిపై ఆత్మ విమర్శ చేసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రెండేండ్లుగా ప్రధాన ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నామని కేటీఆర్ తెలిపారు లగచర్ల, హైడ్రా బాధితులు, మూసీ బాధితులు, ఆరు గ్యారంటీల విషయంలో రెండేండ్లుగా ప్రభుత్వంపై బ్రహ్మాండంగా గొంతెత్తి పోరాడమని గుర్తుచేశారు. తమపై చేసిన ఆరోపణలను కూడా సమర్థంగా తిప్పికొట్టామని చెప్పారు. రేపటి రోజు కూడా ఇలాగే ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వాన్ని నిలదీయడంలో సఫలమయ్యామని చెప్పారు. గెలవాల్సింది పార్టీలు కాదు.. ప్రజలు అని కేసీఆర్ ఎప్పుడూ చెబుతుంటారని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ ఎన్నిక ఎలా జరిగిందనే దానిపై ప్రజల్లో చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ఎన్ని అక్రమాలకు తెరలేపిందో నెల రోజుల ముందే చెప్పామని తెలిపారు. అభ్యర్థి సొంత తమ్ముడికి మూడు ఓట్లు ఉన్న విషయాన్ని ఆధారాలతో సహా ప్రజల ముందు పెట్టామని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని.. కోర్టుకు వెళ్లామని తెలిపారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలు చేశామని అన్నారు. ఏదేమైనా ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పు శిరోధార్యం అని.. దాన్ని తప్పకుండా గౌరవిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ గెలుపు కోసం పనిచేసిన వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా సోషల్‌మీడియాలో పనిచేసే తమ్ముళ్లు, చెల్లెళ్లకు అభినందనలు చెప్పారు. మీకు ఎలాంటి జీతం ఇవ్వకపోయినా.. పార్టీ మీద, నాయకుడి మీద ప్రేమతో మీరు చేస్తున్న కృషిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమితో నిరాశ పడవద్దని బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. గెలుపోటములు సహజమని తెలిపారు. రబ్బర్ బంతిని గోడకు విసిరితే ఎంత బలంగా తిరిగొస్తుందో.. అలాగే మనం కూడా బలంగా వద్దామని తెలిపారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేదాకా.. శక్తివంచన లేకుండా కష్టపడదామని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ పార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఈ ఎన్నికల సమయంలోనే హరీశ్‌రావు తండ్రి అకాల మరణం చెందారని.. ఇవాళ కూడా తన తండ్రికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఉన్నాయని.. అయినప్పటికీ పార్టీ కోసమే పనిచేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ రవీందర్ రావు అన్న చనిపోతే కూడా ఆయన ఉదయం వెళ్లి సాయంత్రం వచ్చేశారని తెలిపారు. అంత కమిట్‌మెంట్‌తో నాయకత్వం పనిచేసిందని వెల్లడించారు. వీరిద్దరే కాకుండా ఎంతోమంది ఇలాగే బీఆర్ఎస్ గెలుపు కోసం పనిచేశారని తెలిపారు. తమ కుటుంబాలను వదిలేసి.. దీపావళికి వెళ్లకుండా జూబ్లీహిల్స్‌లోనే మకాం వేసి బీఆర్ఎస్ కోసం పనిచేశారని అన్నారు. వారందరికీ శిరస్సు వంచి నమస్కారాలు పెట్టారు.

## నాపై దుష్ప్రచారం చేసి గెలవాలనుకున్నారు

గతంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయలేదని, ప్రజలకు ఆ విషయం చెప్పుకోలేక తమపై దుష్ప్రచారం చేసి ఎన్నికల్లో గెలవాలని చూసిందని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అన్నారు. ప్రజలందరూ తమ ఓటుతో బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారాలను తిప్పికొట్టారని ఆయన అన్నారు. రిటర్నింగ్ అధికారి నుంచి ధృవీకరణ పత్రం అందుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారీ మెజార్టీతో గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన విజయం కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై నమ్మకంతో ఓట్లు వేశారని ఆయన అన్నారు. ఈరోజుతో ఎన్నికలు ముగిశాయని, మనమందరం కలిసి మన ప్రాంత అభివృద్ధి కోసం పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు తనపై తప్పుడు ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. బెదిరిస్తే ప్రజలు ఓటు వేసే రోజులు ఎప్పుడో పోయాయని ఆయన అన్నారు. తనను నమ్మి ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపిన నవీన్ యాదవ్, నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘన విజయం

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరోసారి తన ఆధిక్యాన్ని నిరూపించుకుంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నవీన్ యాదవ్ కు 98,988 ఓట్లు రాగా... బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి 17,061 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇండిపెంటెంట్ అభ్యర్థులుగా పోటీ చేసిన వారిలో బేర బాలకిషన్ కు అత్యధికంగా 175 ఓట్లు వచ్చాయి. నోటాకు 924 మంది ఓటు వేశారు.

## జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు

**నిజామాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. 25 వేలకుపైగా ఓట్ల మెజార్టీతో ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగరవేశారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. "జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు. ఈ విజయం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అంకితం. జూబ్లీహిల్స్ తీర్పుతో ప్రజలు %దీ=రా% పార్టీకి సెలవు ప్రకటించారు. రాష్ట్రంలో ఆ పార్టీకి చోటులేదని మరోసారి రుజువైంది. రానున్న రోజుల్లోనూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగుతుంది. నవీన్‌ను గెలిపించిన ఘనత.. సీఎం, మంత్రులు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తది" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

## బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టిన జూబ్లీహిల్స్ ప్రజలు

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**సికింద్రాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించిన నేపథ్యంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారి ఆధ్వర్యంలో ఎర్రగడ్డ డివిజన్ లో పని చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈరోజు పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేకంగా అభినందించి, ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్పులతో హోరెత్తించి, మిఠాయిలు పంచుకున్నారు. సంబురాల అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నాయకులు , కార్యకర్తల సహకారంతో అహోరాత్రులు శ్రమించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొని జూబ్లీహిల్స్ లో విజయం సాధించామని అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టినందుకు కృతజ్ఞతలు. ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధికి, బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారానికి మధ్య జరిగిన ఎన్నికలు ఇవి . జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి జూబ్లీహిల్స్ ప్రజలను వంచించిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు . జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీఆర్ఎస్ వాళ్లు కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి జరగలేదని తప్పుడు ప్రచారాలు చేశారు నేను గాంధీభవన్ లో, జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో జీవోలతో సహా సాక్ష్యాలను చూపించి 6 వేల కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చానని చెప్పడంతో తోక ముడిచి పారిపోయారు . ముఖ్యమంత్రి కూడా ఎన్నికల ప్రచారంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి నా కృషితో వచ్చిన నిధులను ప్రజలకు చెప్పి జూబ్లీహిల్స్ లో కూడా అదే విధంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి మాటలను జూబ్లీహిల్స్ ప్రజలు విశ్వసించి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించారు . ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు బుద్ధి తెచ్చుకుని తప్పుడు ప్రచారాలను మానుకోవాలని నా సలహా. గత పది ఏళ్లలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఒక్క రూపాయి తీసుకురాని నాయకులు కూడా నేడు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు . ఎమ్మెల్యేగా గెలిచిన 16 నెలల్లోనే ఇన్ని నిధులు తీసుకువస్తే భవిష్యత్తులో నియోజకవర్గాన్ని ఏ మేరకు అభివృద్ధి చేస్తామో ముందు ముందు మీరే చూస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన జూబ్లీహిల్స్ ప్రజలకు మరొక్కసారి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఈ సంబురాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, అరవింద్ యాదవ్, గౌరీ శంకర్,బల్వంత్ రెడ్డి, నరేష్, మహేష్,సరిత, భవాని, ధనలక్ష్మి,ధనశ్రీ, గోమతి, తదితరులు పాల్గొన్నారు

## బాలసదనంలో బాలల దినోత్సవం పాల్గొన్న సీపీ విజయ్ కుమార్

**సిద్దిపేట :** బాలల దినోత్సవ వేడుకలలో కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏం. విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ శారదా, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఎంఅండ్ఎచ్ఓ ధనరాజ్, డిపిఓ వినోద్ కుమార్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి సాయి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని కృప భవనం, బాలసదనం, ఆశా జ్యోతి, శిశు గృహ, నిషన్ బాలసదనం పిల్లలు మరియు పాల్గొన్నారు. బాలసదనం చిన్నారుల నృత్య ప్రదర్శన తో అలరించారు. నిషన్ బాలసదనం పిల్లలు భగవద్గీత శ్లోకాలు ఆలకించారు. బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ మాట్లాడుతూ. మన దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ జయంతిని పురస్కరించుకుని వారికి చిన్నారులు అంటే అమితమైన ఇష్టం సందర్భంగా ఈ రోజు బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం. ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం బాగా తీసుకోవాలనీ రోజు వ్యాయామం చెయ్యాలని తెలిపారు. ఎప్పుడూ సేఫ్టీ గా ఉండాలంటే మీరు సమాజం లో అసభ్యంగా ప్రదర్శించే ప్రక్రియలను గుర్తించేలా పిల్లలకు గుడ్ మరియు బ్యాడ్ టచ్ ల గూర్చి తెలపాలని అధికారులకు తెలిపారు. మీ పాఠశాల, గురుకుల, సమాజంలో కానీ ఎక్కడ ఎలాంటి నేరాలు నమోదైన ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన 100 కి డయల్ చెయ్యాలని తెలిపారు. చైల్డ్ కేర్ సెంటర్ లో ఉంటున్నామని బ్యాడ్ ఫీలింగ్ ఉండకుండదనీ మీ కోసం ప్రభుత్వం వివిధ ఏజెన్సీలు ప్రోత్సాహం వారి సహకారంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. రోజు సమాజం లో జరిగే విషయాలు తెలుసుకోవడం కోసం న్యూస్ పేపర్స్, పలువురు పుస్తకాలు చదవాలనీ తెలుగు, ఇంగ్లీష్, హిందీ పలు భాషలు, చుట్టు పరిసరాలలో జరుగుతున్న విషయాలు నేర్చుకోవాలని నా యొక్క విజ్ఞప్తి. సబ్జెక్ట్ జ్ఞానం కాకుండా బయట విషయాలు సైతం నేర్పించాలని ప్రతి అధికారికి తెలిపారు. ప్రతి ఒక్కరికి జీవితలో ఎలా ఉండాలనుకుంటున్నారో ఒక కల ఉండాలనీ. ఆ కలనుసాకారం చేయడంకోసం ప్రతి రోజు కష్టపడితే లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. మేము కూడా క్విజ్, పేపర్స్, బయట కాంపిటీషన్ అన్ని చూసుకుంటూ చదువుకుని ఈ స్థాయికి వచ్చాము.

# ధాన్యం కోతలు లేకుండా కొనుగోళ్లు





**కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి..**
**రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం..**
**కాంగ్రెస్ అంటేనే రైతు పార్టీ..**
**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..**

**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, పెద్దబొంకూరు, కొత్తపల్లి, బోజన్నపేట చీకురాయి గ్రామాల్లో సింగిల్ విండో మరియు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..**

కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు అనేది కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యం అని అన్నారు. రైతన్నలు ఎవ్వరు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బు జమ అవుతుందని అన్నారు. రైతు సరైన, అవసరమైన పత్రాలను కొనుగోలు కేంద్రాల వారికి సకాలంలో అందజేయాలని విజ్ఞప్తి చేశారు. బి.ఆర్.ఎస్ హయంలో కటింగ్ ల పేరిట రైతన్నల నడ్డి విరిచారని విమర్శించారు. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోని వచ్చాక తాను శాసనసభ్యుడుగా ఎన్నికైనప్పటి నుండి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, ఎలాంటి కోతలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని వ్యక్తపరిచారు. కాంగ్రెస్ హయంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్






**పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి.**
**పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, నవంబర్ 14:** పిల్లల ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తల్లిదండ్రులకు సూచించారు. శుక్రవారం పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అన్నారు. పిల్లల హాజరు, పాఠశాలలో నాణ్యమైన బోధన, ఆంగ్ల బోధన, కెరియర్ గైడెన్స్ వంటి వివిధ అంశాలలో విద్యార్థులకు తోడుగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు విద్యార్థులు రాని పక్షంలో ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే బోధనలో నాణ్యత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందనీ , పిల్లలకు పాఠ్యాంశాలు, అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులలో కూడా మార్పులు చేస్తున్నామని అన్నారు. పిల్లలు ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం సాధించేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలు అందించాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరియర్ గైడెన్స్, ఎక్స్పోజర్ విజిట్స్ చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ పాఠశాల లోని విద్యార్థులకు దీటుగా మన పిల్లలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు రెగ్యులర్ గా హాజరు కావాలని కలెక్టర్ కోరారు. పిల్లలపై శ్రద్ధ వహిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా కొంత బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనంతోపాటు విద్యను కూడా అందించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల నిర్వహణ విద్యార్థుల రవాణా బత్యం కోసం రెండు లక్షల రూపాయల చెక్ ప్రధానోపాధ్యాయురాలికి కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సబ్బు రాజకుమారి ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ హత్యకు పూర్వాపరాలు

నాథూరామ్ గాడ్సే (మే 19, 1910 – నవంబరు 15, 1949) గాంధీని హత్య చేసిన వారిలో ప్రధాన పాత్రధారుడు. గాంధీని హత్య చేసిన వ్యక్తిగా గాడ్సే ప్రపంచ వ్యాప్తంగా చిరపరిచితుడు. ఆయన మహారాష్ట్రలోని పూనే జిల్లా బారామతి పట్టణంలో జన్మించాడు. ఆయన తల్లి పేరు లక్ష్మి, తండ్రి పేరు వినాయక్ వామన్ రావు గాడ్సే. మొదట్లో గాంధీని అభిమానించే వాడు. తరువాత గాంధేయవాదం నుండి విడిపోయి ఆర్.ఎస్.ఎస్.లో చేరాడు. 1948లో పూనా నుండి ప్రచురించ బడిన హిందు మహాసభ వారి హిందూ రాష్ట్ర అనే వారపత్రికకు సంపాద కుడుగా పనిచేసాడు. గాడ్సే గాంధీని హతమార్చడం వెనక భారత్ – పాకిస్తాన్ విభజన ప్రధానాంశ నేపథ్యం ఉంది. సంబంధిత పూర్వా పరాలను చూస్తే.. స్వాతంత్ర్యానంతరం గాంధీ ప్రయత్నాలు హిందూ – ముస్లిం విద్వేషాలను నివారించడానికి పరిమితమయ్యాయి. ముస్లిం నాయకుడైన మహమ్మద్ ఆలీ జిన్నాను ప్రధాన మంత్రిగా చేసైనా దేశ విభజనను ఆపాలని గాంధీ భావించారు. ఇది హిందూ – ముస్లింల మధ్య మరింత చిచ్చురాజేసింది. నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్‌లు గాంధీ విధానాన్ని వ్యతిరేకించారు. విభజన జరిగితేనే అల్లర్లు సమసిపోతాయని వారు భావించారు. దేశవిభజనో.. అంతర్గత యుద్ధమో తేల్చుకోండని జిన్నా పిలుపు నివ్వడం గాంధీని ఇరకాటంలో పడేసింది. దేశ విభజన ప్రతిపాదన, దానికి వ్యతిరేకంగా చెలరేగిన అల్లర్లు, అవి దారితీసిన ఉద్రిక్తతలు, మత ఘర్షణల ఫలితంగా అనూహ్యమైన రీతిలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. నాటి పాలక వ్యవస్థ పరిస్థితిని అదుపు చేయలేని అసహాయ స్థితిలో పడింది. మొత్తం పోలీసు బలగాలు దేశ పశ్చిమ ప్రాంతానికి పంప బడ్డాయి. తూర్పు ప్రాంతంలో కల్లోలాలను అదుపు చేసే భారం గాంధీ పై పడింది. దేశ విభజనతో ముఖ్యంగా పంజాబు, బెంగాలు లలో పెద్దఎత్తున సంభవించిన వలసల వల్ల మతకలహాలు, మారణ కాండలు ప్రజ్వరిల్లాయి. 1947లో కాశ్మీరు విషయమై భారత్–పాకిస్తాన్ యుద్ధం తరువాత ఇంటా, బయటా పరిస్థితి మరింత క్షీణించింది. ముస్లిము లందరినీ పాకిస్తాను పంపాలనీ, కలసి బ్రతకడం అసాధ్యమనీ వాదనలు నాయకుల స్థాయి లోనే వినిపించ సాగాయి. ఈ పరిస్థితి గాంధీకి మింగుడు పడని అంశంగా మారింది. దీనికి తోడు విభజన ఒప్పందం ప్రకారము పాకిస్తానుకు ఇవ్వవలసిని 55 కోట్లు రూపాయలను ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిరాకరించింది. ఆ డబ్బు భారతదేశంపై పాకిస్తా న్ యుద్ధం చేస్తే యుద్ధా నికి ఉపయోగ పడుతుందని సర్దార్ పటేల్ వంటి నాయకుల



అభిప్రాయం. కాని అలా కాకుం టే పాకిస్తాన్ మరింత ఆందోళన చెందుతుందనీ, దేశాల మధ్య విరోధాలు ప్రబలి మత విద్వేషాలు సరిహద్దులు దాటుతాయనీ, అంతర్యుద్ధానికి దారితీస్తుందనీ గాంధీజీ అభిప్రాయం. జనవరి 12, 1948 రోజు సాయంత్రం తన రోజువారీ ప్రార్థన సమావేశంలో, మరుసటి రోజు ఉదయం నుండి ఆమరణ ఉపవాసం కూర్చుంటానని గాంధీ ప్రకటించారు. 1948 జనవరి 13న మధ్యాహ్నం సుమారు 12 గంటలకు గాంధీజీ రెండు డిమాండ్లతో నిరాహార దీక్షలో కూర్చున్నారు. మొదటి డిమాండ్ పాకిస్తాన్‌కు భారత్ విభజన ఒప్పందంకు సంబంధిం చిన మిగిలిన రూ.55 కోట్లు ఇవ్వాలి. రెండోది దిల్లీలో ముస్లిం లపై జరుగుతున్న దాడులు ఆగాలి. దీనికి ముందు గాంధీ తన రోజువారీ పనులను పూర్తి చేశారు. నెహ్రూ, పటేల్, ఆజాద్‌లతో ఆయన సుదీర్ఘ చర్చలు జరిపారు. అలా ఆయన ఢిల్లీలో తన జీవితం లో చివరి ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు. ఎవరెంతగా ప్రాధేయపడినా ఆయన తన దీక్ష మానలేదు. చివరకు భారత ప్రభుత్వం దిగివచ్చి పాకిస్తానుకు 55 కోట్ల డబ్బు ఇవ్వడానికి అంగీకరించింది. 1948 జనవరి 18న ఒక శాంతి కమిటీ ఏర్పాటైంది. ముస్లింలు దిల్లీలోని తమ ఇళ్లలోకి వెళ్లవచ్చని, హిందువులు, సిక్కుల ఆక్రమణ నుంచి మసీదులను విడిపిస్తామని, అక్రమ కబ్జాల నుంచి ముస్లింల ప్రాంతాలను విడిపిస్తామని, ఇళ్ల నుంచి భయపడి వెళ్లిపోయిన ముస్లింలు తిరిగి రావడానికి హిందువుల నుంచి ఎలాంటి అభ్యంతరం ఉండదని ఆ కమిటీ మహాత్మా గాంధీకి హామీ ఇచ్చింది. హిందూ, ముస్లిమ్, సిక్కు వర్గాల నాయకులు సఖ్యంగా ఉండటానికి కట్టుబడి ఉన్నామని ఆయనవద్ద ప్రమాణం కూడా చేశారు. జనవరి 18న మధ్యాహ్నం 12.45కు మౌలానా ఆజాద్ ఇచ్చిన నారింజ రసం తాగిన మహాత్మాగాంధీ తన నిరాహార దీక్షను విరమించారు. కాని ఈ వ్యవహారంలో గాంధీ పట్ల మతోన్మాదుల ద్వేషం బలపడింది. మత ప్రాతిపదికన పాకిస్తాన్ ప్రత్యేక దేశం ఏర్పాటుకు గాంధీ వ్యతిరేకిస్తు న్నారని ముస్లింలు భావించగా, ముస్లింల వేధింపులపై ప్రతీ కారం తీర్చుకు నేందుకు గాంధీ తమకు అడ్డుపడు తున్నాడని హిందు తీవ్రవాదులు భావిం చారు. ఈ నేపథ్యంలో గాంధీ హత్యకు దారితీసింది హిందు– ముస్లింల మధ్య నెలకొన్న కలహాలే అనే వాదన బలంగా ఉంది. ఈ క్రమంలోనే నాథూరామ్ గాడ్సే పథకం ప్రకారం 1948 సంవత్సరం జనవరి 30వ తేదీ నాడు బిర్లా మందిర్ ప్రార్థన మందిరం మైదానం లో హత్య చేయడం జరిగిందని స్పష్ట మయింది. నాథూరాం గాడ్సే నారాయణ్ ఆప్తే, గోపాల్ గాడ్సే మరి కొందరు సహాయంతో గాంధీని హత్య చేశాడు. హత్య చేసిన తరువాత పారిపోకుండా ఘటనా స్థలంలోనే పోలీసులకు లొంగి పోయాడు. గాడ్సేని హర్యానాలోని అంబాలా జైలులో 1949 నవంబరు 15న ఉరి తీశారు. 'గాంధీ సమ్మతితో కాంగ్రెస్ లోని అగ్రనేతలు అంతా కలిసి దేశాన్ని చీలికలు – పేలికలుగా మార్చారని, దేశ విభజనకు సమ్మతి తెలిపి పెద్ద కుమారుడు వంటి గాంధీ భారత దేశానికి ద్రోహం చేయడం ద్వారా ఆయన తన ధర్మాన్ని నెరవేర్చడంలో ఘోరంగా విఫలం అయ్యాడని, అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే నేను తుది నిర్ణయానికి వచ్చానని, అందుకే తానే గాంధీని కాల్చిచంపానని" గాడ్సే కోర్టులో వివరించాడు. స్వతంత్ర భారతదేశంలో ఉరితీయ బడిన మొదటి వ్యక్తిగా గాంధీని చంపిన నాథురాం వినాయక్ గాడ్సే చరిత్రలో నిలిచిపోయాడు.

# సంపాదకీయం

## గోరా జీవిత సర్వస్వం

# హేతువాదం

హేతువాదం అనే తాత్విక విధానాన్ని విశ్వసించి అనుసరించే వారిని హేతువాదులు అంటారు. హేతువు అంటే కారణం అని అర్థం. ఏదైనా ఒక విషయాన్ని గుడ్డిగా విశ్వసించకుండా దానికి కారణాలను అన్వేషించడం లేదా ఆరా తీయడాన్ని హేతువాదం అంటారు. జ్ఞానానికి లేదా ఋజువుకు "హేతువు" లేదా "కారణం" అనేది మాత్రమే నమ్మదగిన ఆధారం అని భావించే తాత్విక ధోరణిని హేతువాదం అంటారు. హేతువాదానికి శాస్త్రీయ దృక్పథం పునాది. మానవుడే కొలమానం, మనిషి అన్నిటికీ మూలం అనే మూల సూత్రాలతో హేతువాదం ఆవిర్భవించింది. గోరా'గా ప్రసిద్ధులైన గోపరాజు రామచంద్రరావు నాస్తికుడిగా, హేతువాదిగా, గాంధేయవాదిగా తెలుగు వారందరికీ సుపరిచితులు. ఆయన దృష్టిలో ఆస్తికత, హేతు వాదం రెండు భిన్న ధ్రువాలు. నేటి సమాజంలో అగ్ర, నిమ్న జాతులనే వర్ణ బేధాలు, అంధ విశ్వాసాలు పెరగటానికి ఆస్తికతే కారణం అని ఆయన గట్టి నమ్మకం. మానవులందరూ ఒకటే అన్న భావం పెరగాలంటే , అది ఒక్క నాస్తికవాదం వల్లనే సాధ్యమని విశ్వసించి, నాస్తికభావాల ప్రచారం కోసం తన జీవితమంతా వెచ్చించారు గోరా. పెళ్ళికి ముందే సెక్స్ పై అవగాహనలు, కుటుంబ నియంత్రణ, వీటితో పాటు అప్పటి తెలుగు సమాజంలో ఎన్నో విప్లవా త్మక మార్పులను తెచ్చిపెట్టిన ఘనత గోరాదే. గోరా ప్రస్తుత ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న ఛత్రపూర్ అనే కుగ్రామంలో, 1902, నవంబరు 15 న ఉన్నత కుల హిందూ కుటుంబంలో వెంకట సుబ్బారావు, రాజ్యలక్ష్మి దంపతులకు జన్మించారు. పర్లాకిమిడిలో ప్రాథమిక విద్యాభాసం పూర్తిచేసిన తర్వాత 1913లో పిఠాపురం రాజా కళాశాల ఉన్నత పాఠశాలలో చదివారు. 1920లో పిఠాపురం రాజా అనుబంధ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన గోరా, అప్పుడే ప్రారంభమౌతున్న సహాయ నిరాకరణోద్యమంలో కాలూనారు. 1922లో మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో వృక్షశాస్త్రంలో బి.ఏ చేశారు. రామచంద్రరావు వృక్ష శాస్త్రంలో డిగ్రీ చదివి, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో అదే శాస్త్రంలో మాస్టర్ డిగ్రీలో ఉత్తీర్ణుడయ్యారు. 1922 లో సరస్వతిని ఆమె 10 ఏళ్ళ ప్రాయంలోనే వివాహం చేసుకున్నారు. మధురలోని మిషన్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలో ప్రత్తి పరిశోధనా సహాయకుడిగా, తర్వాత కొలంబోలోని ఒక కళా శాలలో జీవశాస్త్ర అధ్యాపకునిగా, 1928లో కాకినాడ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. తాను నడిచే మార్గం తండ్రికి ఇష్టం లేకపోవడంతో 1928 లో భార్య, పిల్లలతో ఇంటిని వదిలేసి వచ్చారు. స్వతంత్ర భావాలుగల గోరా ఎక్కడా ఉద్యోగంలో నిలువలేక పోయారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలలో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వపు జైళ్లలో కఠిన శిక్షలు అనుభవించారు. గోరా అనేక రచనలను చేశారు. సంఘం, ఆర్థిక సమత అనే పత్రికలను నడిపారు. వర్ణవ్యవస్థ, అంటరానితనం మీద తన యుద్ధాన్ని ప్రకటించిన గోరా 1940 లోఆయన భార్యతో కలసి నాస్తిక కేంద్రాన్ని, కృష్ణా జిల్లాలోని ఒక గ్రామంలో ప్రారంభించారు. దేశ స్వాతంత్ర్యం సందర్భంగా, 1947 లో, కేంద్రాన్ని విజయవాడకు తరలించారు. 1944లో మహాత్మా గాంధీ కోరిక మేరకు అఖిల భారత కాంగ్రేస్ ఆర్గనైజర్‌గా అలహాబాద్, ఢిల్లీలలో పనిచేశారు. స్వాతంత్ర్య సమరయోధుని గానేకాక, సాంఘిక, ఆర్థిక సమానత్వ సాధనకు, మూఢ నమ్మకాల నిర్మూలనకు, ప్రజల్లో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ డానికి, వయోజన విద్యా వ్యాప్తికి, కుల, మత తత్వాల నిర్మూలనకు అనితర కృషి గోరా సల్పారు. గాంధీతో నాస్తికత్వంపై చర్చలు జరిపి, అస్పృశ్యతా నిర్మూలన కోసం కృషి చేసారు. దళితుల దేవాలయ ప్రవేశాన్ని, సమష్టి భోజనాలను, వివాహాలను విస్తృతంగా ఆయన నిర్వహించారు. ఆయనకు తొమ్మిది మంది సంతానం. సంతానానికి ఆయన సందిర్భోచితంగా పేర్లు పెట్టారు. ఉప్పు సత్యాగ్రహం కాలంలో పుట్టినందున లవణం, భారతీయులు చట్టసభలలో నిలిచి గెలిచిన కాలంలో పుట్టినందున విజయం, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో పుట్టినందున ఒక కుమారునికి సమరం, మరొక కుమారునికి నియంత. తొమ్మిదవ సంతానానికి నౌవ్ గా పేర్లు పెట్టారు. హిందీ భాషలో నౌవ్ అంటే తొమ్మిది అని అర్థం. కుమార్తెలు మనోరమ, మైత్రి, విద్య. గోరా 25 ఏళ్ళ వయసు వరకు అస్తికుడే. తరువాత నాస్తిక సిద్ధాంతాలతో జీవితాంతం కృషి సల్పిన గోరా జీవితమే ఒక ఆదర్శం. ఆయన తన భార్యకి గర్భం వచ్చిన ప్రతిసారీ గ్రహణ సమయంలో గర్భవతిగా ఉన్న ఆమెను బయటకి తీసుకొని వెళ్లి తిప్పేవారు. గ్రహణం సమయంలో గర్భిణులు బయట తిరిగినంత మాత్రాన పుట్టబోయే పిల్లలకు గ్రహణం మొర్రి రాదు, అని నిరూపించటానికి. గోరా తన సంతానం అందరికీ, వారివారి అభీష్టం మేరకు, వర్ణాంతర వివాహాలు 'నాస్తిక పద్ధతిలో' జరిపించారు. ప్రముఖ కవి, దళిత కులానికి చెందిన గుర్రం జాషువా కూతురైన హేమలతను, తన కుమారుడైన లవణంకు వివాహం జరిపించిన ఆదర్శవాది గోరా. చెప్పింది చేసి చూపించిన మహనీయుడు ఆయన. 1970 లో బోస్టన్ లోనూ,1974లో హాలండ్ లోని అంష్టర్డాంలో జరిగిన అంతర్జాతీయ హ్యూమనిష్టు మహాసభలలో గోరా పాల్గొన్నారు. తెలుగులో ఒక వార పత్రిక 'సంఘం' ను స్థాపించి, దాని ద్వారా తన ఆశయాలను, లక్ష్యాలను ప్రజలలో విశేషంగా ప్రచారం చేశారు. గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది, నాస్తిక ఉద్యమ నాయకుడు, హేతువాది అయిన గోరా, 26 -07 -1975 న విజయవాడ లోని నాస్తిక కేంద్రంలో ప్రసంగిస్తూ మర ణించారు. గోరా శతజయంతి సందర్భంగా 2002 లో భారత ప్రభుత్వం, తపాలా బిళ్ళను విడుదల చేసింది. నాస్తికత్వం (దేవుడు లేడు), దేవుని పుట్టు పూర్వోత్తరాలు, జీవితం నేర్పిన పాఠాలు, నేను నాస్తికుడిని, సృష్టి రహస్యం, సంఘ దృష్టి, ఆర్థిక సమానత్వం, నాస్తికత్వం – ప్రశ్నోత్తరాలు, నాస్తికత్వం – ఆవశ్యకత తదితర రచనలు చేశారు. ఆయన కోడలైన శ్రీమతి హేమలతా లవణం తన తండ్రి జాషువా రచనలను వెలుగులోకి తెస్తూ, మామగారైన గోరా స్థాపించిన 'నాస్తిక కేంద్రాన్ని' కూడా సమర్ధవంతంగా నడిపారు. ఆమె కూడా 19 -03 -2008 న నాస్తిక కేంద్రం, విజయవాడ లోనే మరణించారు.

# ఖమ్మం వందేళ్ళ ముగింపు ఉత్సవం చారిత్రాత్మక ఘట్టం: రమేష్

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** ఖమ్మంలో డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టమని, పార్టీ శ్రేణులు కష్టజీవులు భాగస్వాములు కావాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ కోరారు. శుక్రవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిపిఐ కి మాత్రమే పొందేళ్ల పోరాట చరిత్ర ఉందన్నారు. కష్టజీవుల పక్షాన అనేక పోరాటాలు చేసి ఎన్నో చట్టాలను సాధించిందన్నారు. దేశంలో సిపిఐ పాత్రలేని పోరాటం లేదన్నారు. పేదలకు ఎర్రజెండా మాత్రమే అండగా ఉంటుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. సంపన్న దోపిడీ నుంచి అన్ని వర్గాలను సిపిఐ కాపాడుతూ వస్తోందన్నారు. బూర్జువ పార్టీలు అధికారమే లక్ష్యంగా పనిచేస్తాయని సిపిఐ ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా అధికారం ఉన్నా లేకున్నా ప్రజలను సమీకరించి పోరాడుతుందన్నారు. అలాంటి పార్టీ వందేళ్ళ ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో అంగరంగ వైభవంగా జరగబోతున్న అన్నారు. డిసెంబర్ 26న ముగింపు సభ నేపథ్యంలో రాష్ట్రంలో మూడు ప్రచార జాతాలు బయలుదేరాయన్నారు. సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ నాయకత్వంలో రేపు గద్వాల నుంచి బయలుదేరిన జాత రేపు మధ్యాహ్నం పెబ్బేరుల ప్రవేశించి మధ్యాహ్నం రెండు గంటలకు వనపర్తి వస్తుందన్నారు. పార్టీ శ్రేణులు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికి విజయవంతం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, నేతలు పృథ్వి నాదం, జయమ్మ శిరీష వంశీ అంజి తదితరులు పాల్గొన్నారు.




## బాలల దినోత్సవం కాదుబాలల భవిష్యత్తు దినం

ప్రధానోపాధ్యాయులు జి. రామకృష్ణారెడ్డి






**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** నెహ్రూ జయంతి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని తపస్విని కిడ్స్ ప్లే స్కూల్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారులు కేక్ కట్ చేస్తూ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, "బాలల దినోత్సవం ఒక పండుగ మాత్రమే కాదు అది బాలల భవిష్యత్తును గుర్తుచేసే ప్రత్యేక రోజు" అని పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు మరింత సమగ్ర ప్రణాళికలతో ముందుకు రావాల్సిన అవసరాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుత కాలంలో ఫ్యాషన్, అవాంఛనీయ అలవాట్లు పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని, అంతకంటే ప్రమాదకరంగా పాఠశాలలవరకు గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారులు చేరుకున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థలు విఫలమవుతున్నాయని, వీటిని అడ్డుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. "దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లోనే ఉంది" అని ఆయన అందరిని మరొక్కసారి చైతన్యపరిచారు. ఈ కార్యక్రమం యాజమాన్య సభ్యులు రామ్ రెడ్డి, ఉపాధ్యాయునిలు వరలక్ష్మి, స్వప్న, భాస్కర్, కాసింభి, తదితరులున్నారు.

## గాయత్రిలో ఘనంగా బాలల దినోత్సవం






**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** శుక్రవారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వివిధ వేషధారణల్లో పాల్గొని అలరించారు. డాక్టర్, టీచర్, లాయర్, అడ్వకేట్, పోలీస్ ఆఫీసర్, మిలిటరీ ఆఫీసర్‌లతో పాటు జాతీయ నాయకులు, గొప్ప రాజులు, చక్రవర్తుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. సమాజంలో ఉన్న వివిధ అంశాలను ప్రతిబింబిస్తూ పిల్లలు చేసిన అభినయాలు అందరినీ అబ్బురపరిచాయి. విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రజనీ దేవి మాట్లాడుతూ, "నేటి బాలలే రేపటి పౌరులు. చిన్నప్పటినుండే మన సంస్కృతి, మంచి విలువలు, సమాజానికి ఉపయోగపడే విషయాల పట్ల అభిరుచి పెంచే విధంగా మా స్కూల్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది" అని తెలిపారు. చైర్మన్ అల్లంకి శ్రీనివాస మాట్లాడుతూ, "నేటి బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత. పిల్లలను సన్మార్గంలో నడిపితే మనం సమాజానికి చేసిన సేవగా భావించాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం అక్షర గ్రామర్ పాఠశాలలో సందడిగా వేడుకలు

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** మహమ్మదాబాద్ మండలంలో నంచర్ల ఎక్స్ రోడ్డులోని శ్రీ అక్షర గ్రామర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు గురువారం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని పాఠశాల పరిపాలన, బోధనా బాధ్యతలను స్వయంగా చేపట్టడం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తరగతులు నిర్వహిస్తూ నాయకత్వం, బాధ్యతా పరమైన స్వభావం, తరగతి నిర్వహణ వంటి అంశాలను అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థులు స్వయంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులలో జిల్లాధికారి పాత్రను,, హిమ బిందు, జిల్లా విద్యాధికారి పాత్రను వరుణ్ తేజ్, మండల విద్యాధికారి పాత్రను పల్లవి, ప్రధానోపాధ్యాయుల పాత్రను కార్తీక్, ఉప ప్రధానోపాధ్యాయుల పాత్రను వివేకవర్ధన్, పాఠశాల ప్రతినిధి పాత్రను వివేక్ నిర్వహించారు. మొత్తం 52 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా మాట్లాడిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రహ్లాద్ రెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, బోధన పట్ల గౌరవం వంటి విలువలను పెంపొందిస్తాయి. భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయి" అని తెలిపారు. పాఠశాల ఆవరణ పండగ వాతావరణంతో కళకళలాడగా, విద్యార్థుల చురుకుదనం, వినూత్న ప్రదర్శనలు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిలబెట్టాయి.

## యూపీఎస్ రుసుంపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం

విద్యార్థుల్లో నాయకత్వ వికాసానికి వేదిక

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండీడ్:** గండీడ్ మండలం రుసుంపల్లిలోని మండల కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వయం పరిపాలన దినోత్సవాన్ని విశేషంగా నిర్వహించారు. ప్రతి విద్యార్థిలో నాయకత్వం, బాధ్యత, నిర్ణయ సామర్థ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాల ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఒకరోజు పాటు పాఠశాల పరిపాలన బాధ్యతలను విద్యార్థులే నిర్వహించడం విశేషం. 8వ తరగతి విద్యార్థిని అక్షిత ప్రధానోపాధ్యాయురాలిగా, సౌమ్య ఎంఇఓగా, పావని డిఇఓగా బాధ్యతలు చేపట్టి సిబ్బంది హాజరు, తరగతుల పర్యవేక్షణ, విద్యార్థుల క్రమశిక్షణపై నిర్ణయాలు తీసుకుని నిజ జీవిత అనుభవాన్ని పొందారు. మొత్తం 28 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తరగతులు నిర్వహించి బోధన అనుభవాన్ని స్వయంగా ఫీలయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.యం. చంద్రకాంత్ మాట్లాడుతూ "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి. తమలోని నాయకత్వ గుణాలు వెలికితీసేందుకు ఇది ఒక మంచి వేదిక. భవిష్యత్తులో కలెక్టర్, డాక్టర్, ఐపీఎస్, ఆర్మీ ఆఫీసర్ వంటి ఉన్నత లక్ష్యాలకు విద్యార్థులు సిద్ధం కావాలి" అని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## గండీడ్ మండలానికి ఎల్.టి. లోన్లు మంజూరు చేయాలని వినతి

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/ గండీడ్:** ఉమ్మడి గండీడ్ మండలానికి ఎల్.టి. లోన్లు మంజూరు చేయాలని ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ శుక్రవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మా సత్యయ్య, సీఈవో భాస్కర్ సుబ్రహ్మణ్యం, జీఎం ప్రభాకర్ రెడ్డి, డీజీఎం సతీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. రైతులు రాబోయే సీజన్‌కు అవసరమైన పెట్టుబడి కోసం ఈ రుణాలు అత్యవసరమని తెలిపారు. ఈ వినతిని అధికారులు సానుకూలంగా స్వీకరించగా, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గండీడ్ ప్రాథమిక సహకార సంఘం తరఫున వారికి చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు.

## నెహ్రూ జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్: మహమ్మదాబాద్** :మండలం అంగన్వాడి సెంటర్ నం.2లో జవహర్‌లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం సందడిగా సాగింది. చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించే ప్రయత్నంలో భాగంగా మాజీ ఎంపీపీ శాంతిరంగ్య పిల్లలకు పలక బలపం అందజేశారు. ఈ సందర్భంగా శాంతిరంగ్య మాట్లాడుతూ నెహ్రూ పిల్లలపై ఉన్న మమతే బాలల దినోత్సవానికి మూలమైందని, ఆయన చూపిన ఆధునిక భారత దిశ చిన్నారులకు ప్రేరణగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ, అంగన్వాడి టీచర్ ప్రియాంక, మాజీ కో–ఆప్షన్ రహీం, మాజీ ఎంపీటీసీ అక్బర్, వేణు గౌడ్, నర్సింలు, రవి నాయక్, వెంకటయ్య, శివమ్మ తదితరులు పాల్గొని పిల్లలను అభినందించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. కలెక్టర్ గా నాగేశ్వరి, డీఈ ఓ గా పావని, ఎంఈఓ గా శ్యామల వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ 167 ఏఈ సురేందర్ పాఠశాల విద్యార్థులకు 350 మందికి 35 వేల విలువగల టై, బెల్టులు, ఐడి కార్డులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం షమీ, ఇన్చార్జి హెచ్ఎం నీలకంఠం, రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి విజయం సంబరాలు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా స్థానిక 8వ కాలనీ చౌరస్తాలో బీజేపీ సీనియర్ నాయకులు మూకిరిరాజు, మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ బాణసంచా కాల్చిసంబరాలను నిర్వహించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ...బీహార్ ఎన్నికలలో ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి పథకాలకు, మంచి పాలనకు, ప్రజాప్రయోజన కార్యక్రమాలకు ఆకర్షితులై స్పష్టమైన మద్దతు అందజేయడం జరిగింది అని మోదీ గారి 'సబ్కా సాథ్ సబ్కా వికాస్' సిద్ధాంతం దేశ ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది అని పేర్కొన్నారు. దేశాన్ని శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ చేస్తున్న కృషికి బీహార్ ప్రజలు ఇచ్చిన స్పందన ఈ విజయంఅని, ఈ ఫలితం దేశ వ్యాప్తంగా మరోసారి ఎన్డీఏ పట్లనమ్మకాన్నిబలపరుస్తోంది. అని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధి సంకల్పాన్ని ప్రశంసిస్తూ, ఈ విజయం రానున్న ఎన్నికలలో కీలకప్రభావాన్ని చూపుతుందని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మూకిరి రాజు,ఆకుల శశికుమార్, కుమార్ గౌడ్, శ్రీనివాస్, దేవేందర్,పాషా,వెంకటి, కుమార్, నాగేందర్, లక్ష్మన్ రంజిత్,అనిల్ కుమార్, బి ఎం ఎస్ ,వి హెచ్ పి నాయకులు వేణుగోపాల్ రావు,దావా రాజిరెడ్డి,కందుల నరహరి,కాశెట్టి వెంకన్న,నాడెం నర్సయ్య లు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణకై ఉద్యమంలో కలిసి రండి!

### గుర్తింపు ప్రాథమిక సంఘాలకు కార్మిక సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి.



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల ఫలితంగా సింగరేణి కి ప్రమాదం ముంచుకొస్తుందని కొత్తబావులకు అనుమతించకపోవడం ఉన్న బావులను అమ్మకాలకు పెట్టడంతో 42 వేల మంది సింగరేణి గని కార్మికుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా తయారైందని ఇలాంటి స్థితిలో సింగరేణి యాజమాన్యం కార్మికుల హక్కులు సౌకర్యాలు బావులలో రక్షణ లాంటి చర్యలేవీ చేపట్టకుండా కార్మికులపై స్వారీ చేస్తుందని ఇలాంటి దశలో చారిత్రిక సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత సింగరేణి కార్మికులకు కార్మిక సంఘాలపై ఉందని దీనిని గుర్తించి సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీలు ఐక్య ఉద్యమంలోకి ముందుకు రావాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు టి శ్రీనివాస్, రియాజ్ అహ్మద్, మాదాసు రామమూర్తి, నేరుటి రాజయ్య, కే విశ్వనాథ్, మణిరం సింగ్, పోచిమల్లులి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజున ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో సింగరేణి రక్షణకై కార్మిక సంఘాల జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జీ ఎల్ బి కే ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం బొగ్గు బావుల వేలం పాటలో పాల్గొనడం ద్వారా పది బావులైన వస్తాయని చైర్మన్ మాట్లాడటం నాలుగు దేశాల్లో సింగరేణి గనుల తవ్వకానికి పూనుకొనబోతుందని సమస్త చైర్మన్ ప్రకటించడం సొంత బాబులను మూసేసి పరాయిబావుల కోసం ఆశపడటం తప్పుడు సంకేతాలను ఇస్తుందని వారు అన్నారు సింగరేణిలో కొత్త బావుల తవ్వకానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సింగరేణి బావుల అమ్మకానికి వ్యతిరేకంగా సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి చేయాలని వారు డిమాండ్ చేశారు గుజరాత్‌లో లాగా సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయించాలని వేలం పాటల ద్వారా లాభాలతో నడుస్తున్న సింగరేణి తెగ నమ్మివేయాలని చూడటం అత్యంత దుర్మార్గమైందని వారు అన్నారు. ఈ నెల 20న గోదావరి వెనులో జరగనున్న ఐక్యవేదిక సమావేశంలో సింగరేణి పరిరక్షణకై కార్యాచరణ రూపొందించబడుతుందని ఈ మేరకు మూడోసారి ఐక్య ఉద్యమంలో కలిసి రావాలని జేఏసీ తరఫున లేఖలు రాయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సమావేశంలో గోదావరిలో బొగ్గు గని కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ జె సీతారామయ్య, ఉద్యోగుల సంఘం నాయకులు కుమారస్వామి, టిఎన్ టియుసి నాయకులు ఏడుకొండలు, కొండి శ్రీనివాస్, ఐ ఎఫ్ టీ యు నాయకులు నరేష్,రాజేశం ఎడ్ల రవికుమార్, రాయ పోచం. తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో ఘనంగా చాచాజీ జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్, (రామగుండం):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో తొలి ప్రధాని వహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం సమీపంలోని నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నెహ్రూ ప్రవేశపెట్టిన పంచ వర్ష ప్రణాళికల వల్లే దేశం ఆర్థికంగా బలంగా ఉందని గుర్తు చేశారు.ముందు చూపుతోనే భారీ పరిశ్రమలు,ఫారిన్ పాలసీ విధానం ద్వారా ఇతర దేశాల నుంచి పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు.దేశానికి నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు.ఎన్ ఎస్ యు ఐ ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి,బొంతల రాజేష్,ఎండీ ముస్తఫా,పాతిపెల్లి ఎల్లయ్య కొమ్ము వేణు,దొంతు శ్రీనివాస్,బాల్ రాజకుమార్,తిప్పారపు శ్రీనివాస్ గట్ల రమేష్,పంజా శ్రీనివాస్,ధూళికట్ట సతీష్,నమిండ్ల ఎల్లేష్ అశోక్,బండి రామ్,మరువక శంకర్,టెంట్ హౌస్ శ్రీను దొంత సతీష్ వంశీ అవినాష్ దినేష్,సుమంత్, చరణ్ రోహిత్ పాల్గొన్నారు

## శ్రీరామ విద్యా నికేతన్ లో ఘనంగా బాలల దినోత్సవం...!

**ముఖ్యఅతిథిగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి..!**




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** గోదావరిఖని లోని శ్రీరామ విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణంలో చిన్నారుల వినోద కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు,చిన్నారుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి హాజరై పిల్లలతో కలిసి పాల్గొన్నారు. చిన్నారుల అందమైన వేషధారణలను చూసి వారు ఆనందాన్ని వ్యక్తపరిచారు...."పిల్లల సృజనాత్మకత, ఉత్సాహం, ప్రతిభ నిజంగా ప్రశంసనీయమైనవి అన్నారు..బాలల దినోత్సవం పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే గొప్ప వేదిక" అని పేర్కొన్నారు..ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కేక్ కటింగ్ నిర్వహించి, పిల్లలందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ జక్కన బాలు ,సిలారపు కళ్యాణ్ మరియు ఉపాధ్యాయులు రాణి,శైలజ,శ్వేత ప్రశాంతి సునీత,నస్రా,అరుణ తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని పిల్లలను అభినందించారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతినీ పురస్కరించుకొని గోదావరిఖని గీతాంజలి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస,వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో పాటు విద్యార్థులు దేశ నాయకులు,వివిధ వృత్తుల వారి వేషధారణలు ప్రదర్శించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేయడం చాలా ఆనందంగా, ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు గురువు యొక్క గొప్పతనాన్ని,ఔన్నత్యాన్ని తెలుసుకునే అవకాశం చాలా ఉంది అందుకే పాఠశాలలో నవంబర్ 14న గొప్ప నేత మహనీయుడు, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు జరుపుకుంటూ విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది రవీందర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాలకిష్టయ్య శతజయంతి కార్యక్రమానికి నిరంజన్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** డాక్టర్ బాలకిష్టయ్య శతజయంతి సందర్భంగా జరగనున్న కార్యక్రమానికి అందరూ పాల్గొనాలని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.శతజయంతి కార్యక్రమం భాగంగా నేడు ఉదయం స్థానిక జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బాలకిష్టయ్య కాంస్య విగ్రహానికి నివాళులు అర్పించనున్నట్లు నిరంజన్ రెడ్డితెలిపారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకానున్నారని పేర్కొంటూ, డాక్టర్ బాలకిష్టయ్య సేవలను స్మరించుకునే ఈ కార్యక్రమంలో అభిమానులు, శ్రేయోభిలాషులు తప్పకుండా నేడు ఉదయం 9 గంటలకు పాల్గొనాలని వారు కోరారు.

# నూతన షావెల్ ను ప్రారంభించిన ఆర్జి 2 జి ఎం బండి వెంకటయ్య



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** సింగరేణి రామగుండం ఏరియా షావల్ సెక్షన్ నందు శుక్రవారం రోజు న ఆర్.జి 2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య నూతనంగా కొనుగోలు చేసిన టాటా కంపెనీ ద్వారా తాయారు చేయమడిన '6.5' క్యూబిక్ మీటర్ షావెల్ లను పూజా కార్యక్రమానంతరం రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఓసిపి3 ఉపరితల గని నందు 6.5 క్యూబిక్ మీటర్ సామర్థ్యం కలిగిన షావల్ ను ప్రారంభించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని. ఈ యొక్క కొత్త యంత్రాలను పూర్తిగా సద్వినియోగ పరుచుకొని గనికి నిర్దేశించినటువంటి లక్ష్యాన్ని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని కోరారు. అందరి కృషి ఉంటేనే సంస్థకి మనుగడ ఉంటుందని, గని యొక్క ఉత్పత్తి ఉత్పాదకత పెరిగినప్పుడే కొత్త యంత్రాల కొనుగోలు చేయవచ్చని, అందరు పూర్తి పనిగంటలు భద్రత ప్రమాణాలు పాటిస్తూ పనిచేసి సింగరేణి సంస్థ ని లాభాల దిశలో పయనించేందుకు కృషి చేయాలనీ కోరారు. ఓసిపి3 లో అన్ని యునియన్ ప్రతినిధులు మరియు కార్మికులు కలిసి పని చేసి ఓసి3 ని కంపనీలోనే 2వ స్థానంలో నిలిపినందుకు అభినందించారు. సింగరేణికి మంచి భవిష్యత్తు ఉందని, ప్రమాదాలను నివారిస్తూ, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, యంత్రాల పని గంటలను పూర్తిగా వినియోగించి, కార్మికుడు తన భద్రత తాను చూసుకొని, యంత్రాల భద్రతను కూడా పాటిస్తూ ఆర్జి2 ఏరియాకి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్జి2 ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జిఎం రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహ్రా, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డిజిఎం ఐఈడి చంద్రశేఖర్, డిజిఎం సర్వే భూక్యా దేసాయి, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ షరీఫ్, పిఓ ఉద య్ హరిజన్, పిఈ జివి రాజాజి, మేనేజర్ భారత్ కుమార్, షా వల్ డిజిఎం నాగేశ్వర రావు, సిఎంఓఏఐ ఎపెక్స్ మెంబర్ పెద్ది నర్సింహులు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శాంసన్, పిట్ సెక్రెట రీ మహేందర్, సేఫ్టీ ఆఫీసర్ లక్ష్మణ్ రావు సంక్షేమ అధికారులు సాయికృష్ణ, అజీజ్, యునియన్ ప్రతినిధులు రాజా సాగర్, ఇత ర యూనియన్ ప్రతినిధులు, అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేడు ముద్విన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పాల్గొననున్న డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాలు మండలంలోని నేడు ముద్విన్ సింగల్ విండో సబ్ కౌంటర్ వద్ద ఆమనగల్ సింగల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఉదయం 10 : 00 గంటలకు డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా చేతులు మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్థానిక విలేకరులతో వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, సింగల్ విండో వైస్ చైర్మన్ డీ, సత్యం, సింగల్ విండో డైరెక్టర్లతో కలిసి ప్రారంభించడం జరుగుతుందన్నారు. రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని వరికి క్వింటాలుకు మద్దతు ధర రూ. 2369 పైసలు మరియు సన్న రకం వడ్లకు రూ. 5, వందల బోనస్ ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక, మండల ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, వ్యవసాయ అధికారులు సరియగు సమయానికి హాజరు కావాలని గంప వెంకటేష్ గుప్తా కోరారు. ఈ సమావేశంలో సింగల్ విండో వైస్ చైర్మన్ సత్యం, సింగల్ విండో సీఈఓ గోరటి దేవేందర్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాలూరి వీరేశం కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు గౌరీ జ్యువెలర్స్ ఏమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు ఏఎన్ఆర్ డెవలపర్స్ ఏమి రెడ్డి పాండురంగారెడ్డి వాళ్ళ తల్లిదండ్రులు కీర్తిశేషులు ఏమి రెడ్డి సుదర్శనమ్మ అల్వాల్ రెడ్డి, మరియు ఏమిరెడ్డి భారతమ్మ మాధవరెడ్డి జ్ఞాపకార్థం 5000 రూపాయలు,మరియు స్థానిక మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ 1000 రూపాయలుమొత్తం 9000 రూపాయలను మృతుడి తల్లికి అందించడం జరిగింది ఈటి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, తాహెర్, కాగుల కుమార్ యాదవ్, కడారి యాదయ్య ,గొడుగు నాని, కాలురి యాదయ్య, గొరెల్లి బిక్షపతి, గోసుల లక్ష్మణ్, గోసుల రాములు, తొగరి పోచయ్య తదితరులు పాల్గొన్నారు మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది

# కాంగ్రెస్ చేస్తున్నా అభివృద్ధికే జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం

**తలకొండ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నిక ఫలితాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గర్వకారణం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గత 2 సంవత్సరాలుగా పేదలకు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమలు నిజం కావడంతోనే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు పట్టం కట్టారు అన్నారు.ప్రతిపక్షం ఎన్ని కుట్రలు అవమానాలు విశపూరిత ఆరోపణలు చేసిన ప్రజలు వాటిని నమ్మకుండా నవీన్ యాదవ్ ను గెలిపించారు.అగ్ర నేత రాహుల్ గాంధీ సారధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది అని కాంగ్రెస్ ను గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## క్రీడల ద్వారా మనో ధైర్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయి

**అత్యా పత్య క్రీడా పోటీలకు 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం**

**వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న అత్యా పత్య క్రీడా పోటీలకు బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెల్దండ ఉమ్మడి మండల సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు వ్యక్తి గతంగా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం క్రీడా నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడాల ద్వారా మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయి అని అన్నారు.ఈనెల 14,15 తేదీలలో ఎనిమిది రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటున్నారు. ఈ పోటీల నిర్వహణ, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని అన్నారు. కార్యక్రమంలో వెల్దండ మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, నాయకులు సూర్య ప్రకాష్ రావు, భావండ్ల మధు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న ఉప్పల ట్రస్టు సేవలు

**మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల వెంకటేష్**



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో వంకూరి లక్ష్మమ్మ,అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకొని మృతువు కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ నాయకులు అంతేన పండు జల్లెల జంగయ్య, చౌటి విజయ్ కుమార్, జెనిగే నరసింహ, జల్లెల పేదయ్య, స్వామి కుమార్, కృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మెడికవర్ ఆసుపత్రిలో ప్రత్యేక ప్యాంక్రియాటిక్ క్లినిక్ ప్రారంభం

**సికింద్రాబాద్ :** తెలంగాణలో యుక్త వయసులో ఉన్నవారికి ఇటీవల ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ గణనీయంగా వృద్ధి చెందుతున్న నేపథ్యంలో మెడికవర్ ఆసుపత్రిలో ప్రత్యేక ప్యాంక్రియాటిక్ క్లినిక్ ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణ లో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కేసులు ఇటీవల పెరుగుతున్న నేపథ్యంలో ఆదిలోనే క్యాన్సర్ ను గుర్తిస్తే నివారణ సులభద్రమవుతుందని అన్నారు. ఈ వ్యాధి ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనబడకపోవడం మూలంగా సమస్యను తీవ్రతరం చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఐపీఎస్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు.....



**అగ్నిధార న్యూస్,సుల్తానాబాద్,నవంబర్ 14** సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు సాంస్కృతిక, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, నృత్యాలు నాటికలు,క్విజ్, డ్రాయింగ్ పోటీలు వంటి విభిన్న కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ ఆనందోత్సాహాలతో మార్మోగింది. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, "పిల్లలు దేశ భవిష్యత్తు. వారిలోని ప్రతిభను వెలికితీయడం, సృజనాత్మకతను పెంపొందించడం మన అందరి బాధ్యత" అని అన్నారు. ఈ కార్యక్రమం ముగింపులో విజేతలకు బహుమతులు అందజేసి సత్కరించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టి ఆర్ పి జిల్లా కమిటీ నియామకం

**అధ్యక్షులుగా కాసిపేట ఉదయ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చల్ల సాయి కృష్ణ.**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని శుక్రవారం ప్రకటించింది. పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న జారీ చేసిన ఉత్తర్వుల మేరకు,మంథని ఉప్పట్ల గ్రామానికి చెందిన కాసిపేట ఉదయ్ ని జిల్లా అధ్యక్షుడిగా,సుల్తానాబాద్ పట్టణానికి చెందిన చల్ల సాయి కృష్ణను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు పార్టీ ప్రకటించింది.గతంలో తీన్మార్ మల్లన్న టీమ్‌లో జిల్లా ఉపాధ్యక్షుడిగా విస్తృత కార్యక్రమాలు,పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉదయ్‌కి ఉంది.ఆయనకు ఈ కీలక పదవి కట్టబెట్టడం ద్వారా జిల్లాలో పార్టీ కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.ఈ సందర్భంగా మాట్లాడిన కాసిపేట ఉదయ్,తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన టి.ఆర్.పి వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రత్యేక కార్యాచరణతో జిల్లాలో పార్టీని ముందుకు తీసుకెళ్తానని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటే విధంగా మండల స్థాయి కమిటీలతోపాటు సభలు, సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులను తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గుండావేణ స్వామి,అడ్లూరి గంగారం,శివ దాస్,పోల్ దాసరి రాజయ్య, పూరెల్ల శ్రీనివాస్ గౌడ్,భూపెల్లి ప్రసాద్,బెజ్జంకి రమేష్,కందికట్ల రమేష్,మారుతి,మురళి, సాయి,ప్రవీణ్,నర్ల శ్రీనివాస్,నర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి రోజు వ్యాయామం అవసరం

**లయన్స్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి,మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వర్యంలో డయాబెటిక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకు డయాబెటిక్ వ్యాధి విస్తరిస్తున్నదన్నారు. నేటి సమాజంలో ఆహారపు అలవాట్లు వ్యవహార చెలి ఈ వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణమన్నారు. డయాబెటిక్ వచ్చినవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రధానంగా ఆహార అలవాట్లను మార్చుకోవడంతో పాటు ప్రతినిత్యం వ్యాయామంతో పాటు వాకింగ్ చేయాలన్నారు. ప్రతిరోజు వాకింగ్ చేయడంతో పాటు 6 నుండి 8 గంటలపాటు నిద్రవసరమన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి డయాబెటిక్ పరీక్ష చేయించుకోవాలని మహేంద్ర కుమార్ రెడ్డి కోరారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని లయన్స్ డయాగ్నొస్టిక్స్ సెంటర్ లో 45 మందికి ఉచితంగా పరీక్షలు లయన్ సంపత్ కుమార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్,మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు, ఆమనగల్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, డయాబెటిక్ క్యాం చైర్మన్ వాడకట్టు సంపత్ కుమార్ , రీజియన్ కార్యదర్శి తలసానివెంకటరెడ్డి, డాక్టర్ దామోదర్ రెడ్డి,డాక్టర్ శివరాం, కల్వకుర్తి క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, నరసింహారెడ్డి ,కల్వ మనోహర్, చంద్రశేఖర్, గుబ్బ కిషన్ ,శివ జగదీశ్వర్ , మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,మయూరి వేణు గోవింద శ్రీనివాస్, బీచని బాలకృష్ణ ,శ్రీనివాస్, కంది ప్రవీణ్ ,పాపిశెట్టి శ్రీనివాస్, రవి గౌడ్,జూలూరు వీరేష్, దారమోని గణేష్ గంధే రవి, శ్రీనివాసరెడ్డి, కొరివి వెంకటయ్య, విజయ భాస్కర్ రెడ్డి, శ్యాంబాబు, చేయూత ఫౌండేషన్ సభ్యులు, లైన్స్ క్లబ్ కల్వకుర్తి, ఆమనగల్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా హనుమానాయక్ కి ఆర్థిక సహాయం

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షులు హనుమానాయక్ కి బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ 20 వేల రూపాయలు ఉప్పల వెంకటేష్ మిత్రమండలి అధ్యక్షుడు టిప్పు సుల్తాన్ ద్వారా హనుమనాయక్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి పట్టణ కేంద్రంలో రామస్వామి అనారోగ్యం తో మరణించడం జరిగింది.స్థానిక బీ ఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వాయిస్ చైర్మెన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పీటీ సీ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జోతయ్య సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, మాజీ వార్డ్ సభ్యులు ఈశ్వర్ దశరథ రవి కుమార్, మల్లేష్, సిహెచ్ మల్లేష్, కుమార్, నరసింహ, చెన్నయ్య, రాములు, ప్రశాంత్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మోర మల్లయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గట్టు ఇప్పలపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు, బీ ఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య, కాలీమ్,ఏదుల శరత్చంద్ర, ఏదుల అనిల్,పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 19న జాబ్ మేళా

**జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి , నవంబర్ -14**జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు నవంబర్ 19న బుధవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో మొత్తం 67 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, సేల్స్ ఎగ్జిక్యూటివ్ 60, ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ 4, హెచ్ఆర్ 2, ఆఫీస్ బాయ్ 1 పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.సేల్స్ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఇంటర్మీడియట్, డిగ్రీ ,డిప్లమా, ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఉద్యోగాలకు అగ్రికల్చర్ బీఎస్సీ, హెచ్ఆర్ ఉద్యోగాలకు ఎంబీఏ ,ఆఫీస్ బాయ్ పోస్ట్ లకు పదవ తరగతి, విద్య అర్హతలు కలిగిన వారు అర్హులు ఆసక్తి ఉన్నవారు నవంబర్ 19న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కమాన్ పూర్ లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**అగ్నిధార న్యూస్ కమన్పూర్ కమాన్ పూర్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడంతో పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం స్థానిక బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్యాల తిరుపతి, అంబీర్ శ్రీనివాస్, అబ్దుల్ రఫీక్, దాసరి గట్టయ్య, సయ్యద్ ఇక్బాల్, కుక్క రవి, కటకం రవి, శవ శంకర్, బొల్లపల్లి తిరుపతి గౌడ్, అనవేని లక్ష్మీరాజం, మల్యాల మహేష్ గౌడ్, పంజా సాయిరాం గౌడ్, కోలా నర్సాగౌడ్, చాట్ల గట్టయ్య, చిగురు రవి, ఎండి.ముజాహిద్, బంగారు గట్టయ్య, బోనాల సత్యం, ఆమీర్ ఖాన్, మల్యాల రాజేష్, చిప్పకుర్తి కనుకయ్య, చిందం సతీష్, రామస్వామి, రఫిక్ సోహెల్, బుర్ర సిద్ధార్థ, గఫూర్ తోపాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ ద్వారా బియ్యం అందజేత

**అగ్నిధార న్యూస్ కమన్పూర్ :**-గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజేంద్రనగర్ కు చెందిన బోయపోతుల కుమార్, వయసు 36 సంవత్సరాలు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెల్సిన ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబానికి 25కిలోల బియ్యం అందజేశారు.జూలపల్లి గ్రామ పంచాయతి పరిధిలోని పేద కుటుంబానికి చెందిన రేణికుంట్ల నరేందర్, వయసు 46 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించగా, ప్రస్తుతం 8ఇంక్లైన్ కాలనీలో నివాసం ఉంటున్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం ఫౌండేషన్ సభ్యులు అందజేసారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, కుక్క వర ప్రసాద్, కురిమిళ్ల ప్రశాంత్, జంగిలి అంజన్న, చొప్పరి సంతోష్, కళ్ళేపెల్లి నర్సింగం, ఇరుగురాల పోశం, నర్సయ్య, ఓదెలు, మధునయ్య, రేణికుంట్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ విజయం చరిత్రాత్మకం

**కృషి చేసిన నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు చారిత్రాత్మకమైన విజయం అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపుకు సహకరించిన కల్వకుర్తి నియోజక వర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులకు పార్టీ శ్రేణులకు ఆయన పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి, అనంతమైన అబద్ధాలకు ప్రజలు చెప్పిన గుణపాఠం అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రెండేళ్లుగా రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనకు ఈ ఉప ఎన్నిక రెఫరెండం లాంటిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు పై సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు

**మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ పట్టణ కేంద్రంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో భాగంగా నవీన్ యాదవ్ గెలుపు పొందడంతో మార్కెట్ కమిటీ చైర్మన్ యా ట గీత నరసింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చౌరస్తాలో టపాసులు పేల్చి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమానికి, ప్రజా పాలనకే ప్రజలు పట్టం కట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి పాలనలో, ప్రజా రంజకమైన పాలనలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంబరాలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో భాగంగా నవీన్ యాదవ్ గెలుపు పొందడంతో మండల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమానికి, ప్రజా పాలనకే ప్రజలు పట్టం కట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి పాలనలో, ప్రజా రంజకమైన పాలనలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఎర్ర శ్రీను ముదిరాజ్, హరికిషన్, కొయ్యల పుల్లయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్, పురుషోత్తం చారి, బాణావత్ శంకర్ నాయక్, ఎండి రషీద్, హామీద్, దాసరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## పాస్ ఉంటేనే లోపలికి అనుమతి

మరికొన్ని గంటల్లో మహేశ్-రాజమౌళి సినిమాకు సంబంధించిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ భారీ లెవల్లో జరగబోతుంది. శనివారం(నవంబరు 15) సాయంత్రం హైదరాబాద్ శివారులో ఈ వేడుక జరగనుంది. గత కొన్నిరోజుల్లో పలు ప్రమాదాలు జరిగిన దృష్ట్యా.. కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే డైరెక్టర్ రాజమౌళి ఇప్పటికే వీడియో రిలీజ్ చేసి తగు జాగ్రత్తలు చెప్పారు. ఇప్పుడు హీరో మహేశ్ బాబు వంతు వచ్చింది. పాస్‌పోర్ట్ (ఈవెంట్ పాస్) ఉంటేనే లోపలికి అనుమతి ఉంటుందని, లేదంటే మాత్రం వచ్చేయకండి అని సుతిమెత్తగా చెప్పారు. ఇంకా చాలా ఈవెంట్స్ ఉండనే ఉంటాయని అభిమానులు కంగారుపడొద్దని జాగ్రత్తలు చెప్పారు. 'ఈవెంట్ రోజున ఆర్ఎఫ్‌సీ మెయిన్ గేట్ మూసేసి ఉంటుంది. మీతో పాటు ఉన్న పాస్ స్కాన్ చేస్తే మీరు ఏ గేటు నుంచి రావాలో చూపిస్తుంది. ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించండి. పోలీసులకు, సెక్యూరిటీ వాళ్లకు సహకరించండి. పోలీసులు మనకు చెప్పింది ఏంటంటే.. అందరూ ఎంత తక్కువ ట్రాన్స్‌పోర్టేషన్‌తో వస్తే అందరికీ అంత ఈజీగా ఉంటుంది. పాస్‌పోర్ట్ లేకుండా కంగారుపడి వచ్చేయకండి. మనకు ఇంకా చాలా ఈవెంట్స్ ఉంటూనే ఉంటాయి. రేపు సాయంత్రం కలుద్దాం' అని మహేశ్ బాబు చెప్పారు.



## హీరోగా టాలీవుడ్ కమెడియన్.. టైటిల్‌తోనే హైప్!

టాలీవుడ్‌కు ఆణిముత్యంలా దొరికిన కమెడియన్ సత్య. అతని కామెడీ టైమింగ్ చూసి మరో బ్రహ్మానందం దొరికాడంటూ ఇప్పటికే ప్రశంసలొచ్చాయి. అటు నటుడిగా.. ఇటు కమెడియన్‌గా టాలీవుడ్‌లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నారు. మత్తు వదలరా మూవీలతో సత్య తానేంటో నిరూపించుకున్నాడు. తెలుగు సినిమా కామెడీకి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయాడు. తాజాగా ఆయన హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. మత్తు వదలరా, హ్యాపీ బర్త్ డే చిత్రాలను తెరకెక్కించిన రితేశ్ రాణానే సత్యను హీరోగా ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రంపై టాలీవుడ్ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ మూవీ టైటిల్‌తో పాటు సత్య ఫస్ట్ లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ చిత్రాకి జెట్లీ అనే ఆసక్తికర టైటిల్ ఖరారు చేశారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా సత్య ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ టాలీవుడ్ సినీ ప్రియులను తెగ ఆకట్టుకుంటోంది.



## 'అఖండ 2 : తాండవం' తో బాలయ్య మాస్ పండగ మొదలు

నందమూరి బాలకృష్ణ అంటే ప్రత్యేకమైన డైలాగ్ డెలివరీ, పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, మాస్ ఇంపాక్ట్ తప్పక గుర్తుకు వస్తాయి. స్క్రీన్ మీద కనిపిస్తే థియేటర్లు దద్దరిల్లుతాయి. ఇప్పుడు అదే ఎనర్జీని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి బాలయ్య 'అఖండ 2 : తాండవం' తో సిద్ధమవుతున్నాడు. బోయపాటి శ్రీను %-% బాలయ్య కాంబినేషన్ అంటే ఎలాంటి స్థాయి హడావిడి జరుగుతుందో ప్రేక్షకులు బాగా తెలుసు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్‌తో అఖండ సీక్వెల్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. శివతాండవం చేస్తున్నట్టుగా బాలయ్య అద్భుతమైన లుక్ ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్‌కి సోషల్ మీడియాలో అద్భుత స్పందన వచ్చింది. ఆ తర్వాత వచ్చిన టీజర్ మరింత సెన్సేషన్ క్రియేట్ చేసింది. బాలయ్య పవర్, బోయపాటి స్టైల్ ఎలివేషన్స్, తమన్ బ్లాస్టింగ్ బీజీఎం అన్ని కలిపి సినిమాపై అంచనాలు రెట్టింపు చేసింది. పాన్ ఇండియా ఆడియన్స్ కూడా ఈ సీక్వెల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమాపై భారీ అంచనాల నడుమ ఇప్పుడు మేకర్స్ ముంబై పీవీఆర్ జుహూలో 'అఖండ 2' ఫస్ట్ సింగిల్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఇప్పటి వరకు బాలయ్య సినిమాలు హైదరాబాద్ లేదా ఆంధ్రా/తెలంగాణలో ప్రమోషన్స్ చేసేవి. కానీ ఈసారి పాన్ ఇండియా టార్గెట్‌తో నేరుగా ముంబైలో ఈవెంట్ ప్లాన్ చేయడం హాట్ టాపిక్ గా మారింది. ఇదే ఈవెంట్‌తో సినిమా ప్రమోషన్స్ దేశవ్యాప్తంగా అధికారికంగా ప్రారంభం కానున్నాయి. సంగీత దర్శకుడు ఎస్.తమన్ మొదటి భాగంలో అందించిన %బీ+వీ% ఇప్పటికీ కల్ట్ లెవెల్ లో ఉంది. ఈసారి కూడా అఖండ రేంజ్‌ను మించిపోయేలా సౌండ్ డిజైన్, %బీ+వీ%, పాటల్లో తన బెస్ట్ ఇచ్చాడు. నాలుగు నిమిషాల పాటు సాగిన ఈ పాటలో బాలకృష్ణ పవర్ ఫుల్ లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకులకి మంచి అనుభూతి అందించాడు. బాలయ్య మాస్ ఇంపాక్ట్‌ను థియేటర్లలో ఎన్నడూ లేని విధంగా అనుభూతి చెందించేలా తమన్ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు అర్థమవుతుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న 'అఖండ 2 : తాండవం' డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. రిలీజ్‌కు ముందే ఫ్యాన్స్ సోషల్ మీడియాలో "తాండవం మొదలైంది" అంటూ భారీ ట్రెండ్ సృష్టిస్తున్నారు

## ఇలాంటివి చేస్తారని ఇంటర్వ్యూలకి రావాలంటేనే భయమేస్తుంది



నేషనల్ క్రష్ రష్మిక ఇటీవల 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాతో ప్రేక్షకులను కన్నీరు పెట్టుకునేలా చేసింది.ఆమె నటనకు అమ్మాయిలతో పాటు సినీ సెలబ్రిటీలు సైతం ఫిదా అయిపోయారు. కానీ గత కొద్ది రోజులుగా ఆమెను నెటిజన్లు దారుణంగా ట్రోల్స్ చేస్తున్నారు. ఇటీవల చేసిన కామెంట్స్ కాస్త వివాదాస్పదమవ్వగా.. అమ్మడుని ఆడేసుకుంటున్నారు. అసలేం జరిగిందంటే.. రష్మిక 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా జగపతి బాబు హోస్ట్ చేస్తున్న జయమ్ము నిశ్చయమ్ము టాక్ షోలో పాల్గొని పలు కామెంట్లు చేసింది. కానీ ఇందులో మరీ ముఖ్యంగా.. అబ్బాయిలకు పీరియడ్స్ వస్తే ఆ బాధ వాళ్లకు తెలిసేది అని చెప్పింది. ఇక వాటిని కాస్త తప్పుగా అర్థం చేసుకున్న జనాలు ఫైర్ అవుతున్నారు. మగవాళ్లు ఎంత కష్టపడుతున్నారో చూడు.. కుటుంబాన్ని మొత్తం పోషించేది మగవారే అని మండిపడుతున్నారు. అలాంటిది మగవారిని చులకనగా మాట్లాడుతావా? అని తిడుతున్నారు. తాజాగా, ఈ విషయంపై రష్మిక స్పందిస్తూ.. "నేను అందుకే ఇంటర్వ్యూలకు రాను. ఒకవేళ వస్తే ఏదో ఒకటి అడుగుతారు. ఆ ప్రశ్నలకు నేను చెప్పిన సమాధానాలను తప్పుగా అర్థం చేసుకుని నా మీద ట్రోల్స్ చేస్తారు. ఇటీవల మగవారికి పీరియడ్స్ రావాలన్న ఉద్దేశం వేరు. కానీ వాళ్లు అర్థం చేసుకున్నది వేరే. నా కామెంట్స్‌ను కొందరు తప్పుగా ప్రచారం చేస్తున్నారు. కానీ ఎలాంటి దురుద్దేశం లేదు. ఇలాంటివి చూసినప్పుడు ఇంటర్వ్యూలకు రావాలంటేనే భయం వేస్తోంది" అని చెప్పుకొచ్చింది. కాగా.. రష్మిక త్వరలో 'మైసా' అనే పాన్ ఇండియా సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

## ఎలాంటి సమాజంలో జీవిస్తున్నామో ఇప్పుడే అర్థమైంది

షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ఫుల్ పాపులారిటీ దక్కించుకుని నటనపై ఆసక్తితో హీరోయిన్‌గా ఇండస్ట్రీలో కొనసాగుతోంది చాందినీ చౌదరి. 'కలర్ ఫొటో' చిత్రంలో వచ్చి మొదటి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అప్పటినుంచి పలు చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమాతో బిజీగా ఉంది. ఈ మూవీ నేడు గ్రాండ్‌గా విడుదలై.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, చాందినీ చౌదరి సోషల్ మీడియా ద్వారా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఓ కార్ షోరూం వద్ద కొందరు వీధి కుక్కలను పట్టుకుని తీసుకువెళుతున్నారు. అయితే ఆ కుక్కను బంధించి ట్రాలీలో ఎక్కిస్తున్న క్రమంలో దాన్ని కింద నుంచి పైకి విసురుతున్నట్లుగా ఉంది. అందులో పట్టకపోవడంతో కుక్క కిందపడిపోతుంది. బ్రతికి ఉన్న కుక్కను వస్తువులా ట్రీట్ చేస్తూ నిర్లక్ష్యంగా దాన్ని పైకి విసరడం చేస్తున్న వీడియోను షేర్ చేస్తూ ఫైర్ అయింది. "నోరులేని జీవాల పట్ల ఇంతటి అమానుషమా. అవి కూడా మనలాగే ప్రాణులనే విషయాన్ని చాలామంది మర్చిపోయారు. వాటిని అలా విసరడం ఎంత ఘోరమైన చర్య. వాటికి హాని కలుగుతుందనే కనీస ఆలోచన లేకుండా విచక్షణా రహితంగా ప్రవర్తిస్తున్నారు. కనీసం జంతువుల పట్ల జాలీ, దయలేని సమాజంలో మనం జీవిస్తున్నాం అని ఈ సంఘటతో అర్థమైంది" అని రాసుకొచ్చింది. ఇక ఈ ఘటన విశాఖపట్నంలోని వరుణ్ మోటార్ ముందు జరిగినట్లు తెలపడంతో పాటు మున్సిపాలిటి అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com